
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
బుధవారం 23 ఆగస్టు 2017 • 16

భూకబ్జా రాజకీయాల్ని తిప్పి కొట్టాలి!



- వైసీపీ కుంభకోణాల చరిత్ర ఉన్న పార్టీ
- ఓట్ల కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారు
- ప్రశాంత కాకినాడలో అలజడి సృష్టిస్తున్నారు
- వైజాగ్ ఓటర్ల విజ్ఞత గుర్తు చేసుకోవాలి
- కాకినాడ కార్పొరేషన్‌లో విజయం మాదే

మంత్రి యనమలతో ఇంటర్వ్యూ..

- 2లో

వేడి.. వేడిగా..

ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రెండు ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ అగ్రనాయకులంతా ఇక్కడకు వాలిపోతున్నారు. డివిజన్లలో ప్రచారం హోరెత్తుతోంది. మంత్రులు సైతం ప్రచారంలోకి దిగారు. టీడీపీ 48 డివిజన్లకుగాను ప్రతి డివిజన్ కు ఒక ఎమ్మెల్యేను ఇన్ చార్జిగా, ఐదు డివిజన్లకు ఒక మంత్రిని పర్యవేక్షకునిగాను నియమించింది. దాంతో ఆ పార్టీలో ఎక్కడలేని జోష్ వచ్చేసింది. ఇక వైసీపీ కూడా ముఖ్య నాయకులందరినీ ఇక్కడకు రప్పిస్తోంది. ఇప్పటికే వారం రోజులుగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఎన్నికల బాధ్యతనంతా భుజాన వేసుకుని నడిపిస్తున్నారు. ప్రచారం కోసం నేతలను రప్పిస్తున్నారు. దీంతో ఆయా పార్టీలోనూ దూకుడు కనిపిస్తోంది. జగన్ , చంద్రబాబు పర్యటనలకూ రంగం సిద్ధమైంది.



34వ డివిజన్‌లో ప్రచారంలో భాగంగా బజ్జీలు వేస్తున్న చినరాజప్ప



వైసీపీ ప్రచారం...

గెలుపు ఎవరిది..?

- కాకినాడ ఎన్నికల సరళిపై వైసీపీ ఆరా
- ప్రశాంత్ కిషోర్ బృందం తాజా సర్వే
- కాంగ్రెస్, రెబల్స్ బెడదపై ఆందోళన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)
కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో ఎన్నికల సరళి ఎలా ఉందో ఓటరు నాడి తెలుసుకునేందుకు వైసీపీ సర్వే చేయించుకున్నట్టు సమాచారం. ఈ ఎన్నికలపై వైసీపీ ఇదివరకే ప్రత్యేక సర్వే చేయించుకుంది. ఇది రెండో దఫా సర్వే. జగన్.. ముఖ్య సలహాదారునిగా నియమించుకున్న ప్రశాంత కిషోర్ (పీకే) బృందం ఈ సర్వే నిర్వహించింది. కాకినాడ నగరంలో 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతుండగా ఇందులో కొన్నింట్లో శాంపిల్ సర్వే నిర్వహించినట్టు చెప్తున్నారు. వైసీపీ గెలుపునకు ఆటంకం కలిగించే అంశాలను ఈ సర్వేలో రాబట్టి వాటిని పరిష్కరించుకునేందుకు ఆ పార్టీ నేతలు ఈ సర్వే చేయించినట్టు చెప్తున్నారు. 48 డివిజన్లలోనూ వైసీపీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మెజార్టీ వార్డులలో రెబల్స్ బెడద ఉంది. ఆయా రెబల్స్ ఉన్నచోట - మిగతా 15లో

పోలీసుల అదుపులో బుకీలు

మొత్తం 16 మంది నిందితులు?.. మాజీ ఎమ్మెల్యే అనుచరులుగా అనుమానం.. పోలీసుల గోప్యం

- వివరాలు 7లో



పాము కాట్లు

- వర్షాలకు పుట్టల్లోంచి బయటకొస్తున్న పాములు
- విష సర్పాల బారిన పడుతున్న గ్రామీణులు
- నెలరోజుల్లో 82 మందికి పాముకాట్లు
- జీజీహెచ్ కు పెద్ద సంఖ్యలో వస్తున్న బాధితులు

జీజీ హెచ్(కాకినాడ): ఎండాకాలానికి ధీటుగా ఉష్ణోగ్రతలు నమోదవుతూ, ఒక్కసారిగా పడుతున్న వర్షాలకు పుట్టల్లో ఉండే పాములు బయటకు వస్తున్నాయి. దీంతో జిల్లాలోని వ్యవసాయ కూలీలు, సామాన్యులు విష సర్పాల బారిన పడుతున్నారు. ఇటీవల ప్రతీరోజు పాముకాట్లకు గురై చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి వస్తున్న వారి సంఖ్య ముగ్గురు నుంచి నలుగురి వరకు ఉంటోంది. నెల రోజుల్లో 82 మంది పాముకాట్లకు గురై కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. పాముకాట్ల బారిన పడిన వారికి శరీరంలోకి వ్యాపించిన విష తీవ్రతను బట్టి యాంటీ స్నేక్ వేనమ్ (ఏఎస్‌వీ) వ్యాక్సిన్ డోస్‌లు పెంచుతూ - మిగతా 15లో



కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో కుదేలవుతున్న బ్యాంకింగ్ రంగాన్ని కాపాడాలని కోరుతూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా అన్ని బ్యాంకుల ఉద్యోగులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని బ్యాంకులన్నీ మూతపడ్డాయి. ఉద్యోగులు ఆయా ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. అమలాపురంలో ఉద్యోగుల నిరసన ఇది...

తరిగిపోయిన కొండలు



'ఎర్ర'కొండ డొల్ల

- లీజు పూర్తయినా ఆగని తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు - 15లో

మినీ లోకం





అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో మంగళ వారం 504 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.6లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.42వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	24
ఓల్డ్‌సీసీ	47	16
న్యూసీసీ	47	14
ప్రకాశ్‌సదన్	86	22
ఎస్‌జీహెచ్	59	18
హరిహరసదన్	140	75
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	5



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి మంగళ వారం 517మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.24917 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.13323 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

మళ్లీ మొదలైంది



రాజమహేంద్రవరంలో హైటెక్ వ్యభిచారం?
ముంబై, చెన్నైల నుంచి నగరానికి అమ్మాయిలు..
జీవితాలు నాశనం చేసుకుంటున్న యువకులు...
నిర్వాహకులతో గొడవలు పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్న యువతులు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరంలో హైటెక్ వ్యభిచార కలాపాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. నగరం నడిబొడ్డున రెండు దశాబ్ధాల క్రితం వ్యభిచార ముఠాలు పెద్దఎత్తున ఇక్కడ వారు కార్యకలాపాలు నిర్వహించుకునేవారు. క్రమేపీ ఆ ముఠాల జాడ కనుమరుగైంది. పడుపు వృత్తి నుంచి పరివర్తన చెంది సమసమాజంలో కలసిపోయి సాధారణ జీవితాల్లోకి ఇమిడిపోయారు. అటుపై సీతంపేట, బృహన్నలపేటలో ఈ ముఠాసభ్యులు గతంలో ఉండేవారు. వాళ్లు కూడా అక్కడ నుంచి వెళ్లిపోయారు. రాజమహేంద్రవరం శివారు ప్రాంతాలు, రూరల్ గ్రామాలను అడ్డాగా చేసుకుని కొన్ని వ్యభిచార ముఠాలు నివాసగృహాల మధ్య ఇళ్లను తీసుకుని గుట్టుచప్పుడు కాకుండా చాపకింద నీరులా పెద్దఎత్తున వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ ప్రాంతాలనుంచి ఈ పడుపు వృత్తిలో ఉన్న కొంతమంది యువతులను రాజమహేంద్రవరం తీసుకువస్తున్నారు. ఒకరిద్దరు బ్రోకర్‌ల ద్వారా నగరంలో కొంతమంది యువతను ఆకర్షించి మొబైల్ ఫోన్‌ల్లో సంప్రదింపులు చేసి నేరుగా ఆ యువతులను వారి వద్దకు చేరుస్తున్నారు. రాజమహేంద్రవరంలో ఇదంతా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్నట్టుగా తెలిసింది. పీఅండ్‌టీ కాలనీ, వీఎల్ పురం, లలితానగర్, కొంతమూరు పరిసర ప్రాంతాల్లో నివాసగృహాల మధ్య అక్కడ ఉన్న స్థానికులకే అనుమానం రాకుండా ఉంటూ వారి వ్యభిచార కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్టు సమాచారం. ముందస్తు సమాచారం మేరకే కొన్నిచోట్ల అర్బన్ జిల్లా పోలీసులు దాడులు చేస్తున్నారు. ఒకచోట దాడి జరిగేలోపు మిగిలిన వారికి సమాచారం వెళ్లి ఎవరికి వారు సర్దుకోవడంతో ఈ ముఠాజాడ పూర్తిస్థాయిలో కనుగొనడం పోలీసులకే కత్తిమీద సాములా మారింది.

● ***ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు..***

ముంబై, చెన్నై, బెంగళూరు ప్రాంతాల నుంచి అందమైన యువతులను రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాలకు తీసుకువచ్చి వ్యభిచారం చేస్తున్నట్టుగా తెలిసింది. గతంలో కూడా కొంతమూరులో పట్టుపడిన ఒక నిర్వాహకుడి వద్ద బెంగళూరుకు చెందిన మోడలింగ్ చేసే యువతి ఉండడం తెలిసిందే. అతితక్కువ కాలంలో ఎక్కువ ధనార్జన చేసే మార్గాలను కొంతమంది ఎన్నుకుంటున్నారు. ఇందులో భాగంగానే చాటింగ్‌ల ద్వారా ఈ వృత్తిలో ఉన్న అందమైన యువతులను ఎంపిక చేస్తున్నారు. రేటు ముందే మాట్లాడుకుని వారం,పదిరోజుల బస ఏర్పాట్లు స్థానికంగా చేస్తున్నారు. అప్పుడు వారిని ఇక్కడకు రప్పించి ధనవంతులను ఆకర్షించి వ్యభిచారం నిర్వహిస్తున్నట్టుగా గతంలో జరిగిన ఒకటి, రెండు సంఘటనలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇది ఆ రెండు దాడులతో కనుమరుగైందని అందరూ భావిస్తున్నా గతం కంటే ఇప్పుడు హైటెక్ వ్యభిచారం మరింత పెరిగింది.

● ***ఇంజనీరింగ్ విద్యార్థులే టార్గెట్***

ఇప్పటివరకు చెప్పిందంతా ఒక వైపైతే, ఇతర ప్రాంతాల్లో బుక్ చేసుకుని రాజమహేంద్రవరాన్ని షెల్టర్‌గా ఉపయోగించుకునే పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి. ఈ హైటెక్ వ్యభిచారం బారిన కొంతమంది ఇంజనీరింగ్ విద్యార్థులు పడినట్టు తెలిసింది. ఎక్కువగా యువతను ఈ హైటెక్ వ్యభిచారం నిర్వాహకులు ఆకర్షించి ఫోన్ నెంబర్లు సంపాదించి తొలుత మెసెజ్‌ల ద్వారా రెచ్చగొట్టి అటుపై రంగంలోకి దించుతున్నట్టు సమాచారం. దీంతో గుట్టుచప్పుడు కాకుండా హైటెక్ వ్యభిచారం విస్తరిస్తోంది.

● ***నిఘా సడలితే ప్రమాదమే***

వ్యభిచారం ముఠా కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. మొబైల్ ఫోన్, నెట్‌లు అరచేతిలోకి వచ్చాక ఆధునిక పరిజ్ఞానం వెర్రిపుంతలు తొక్కి యువత పెడదోవ పడుతోంది. అమ్మాయిల కోసం ఎంత డబ్బు అయినా ఖర్చు పెట్టే కొంతమంది యువతను ఆకర్షించి హైటెక్ వ్యభిచారం ముఠా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఉదయం నుంచి రాత్రి 10గంటల వరకు యువకుల వెంట ఈ హైటెక్ వ్యభిచారం ముఠా యువతులు స్నేహితుల మాదిరిగా తిరుగుతూ ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తున్నారు. నగరంలో ఉన్న షెల్టర్లకు చేరుకుని అటుపై ఎవరికి వారు వెళ్లిపోతున్నారు. రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా పోలీస్‌లు ఈ ముఠాపై నిఘా పెట్టకపోవడంవల్ల వారి కార్యకలాపాలు విస్తృతమవుతున్నాయి.అర్బన్ జిల్లా పోలీస్‌శాఖలో ఒక ప్రత్యేక విభాగం ఇటువంటి ముఠాలపై దృష్టి కేంద్రీకరించకపోతే పెద్ద నగరాల్లో మాదిరి హైటెక్ వ్యభిచారం హద్దులు దాటే ప్రమాదముంది. అనేకమంది యువకుల జీవితాలు పాడవుతాయి.

● ***హత్యలకు దారి***

హైటెక్ వ్యభిచారం విస్తృతంగా జరుగుతున్న రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని మహిళల హత్యలు కూడా ఈ ముఠాలకు సంబంధించినవే అనే అనుమానాలు వ్యక్తమౌవుతున్నాయి. గతంలో రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని మహిళలు 25 నుంచి 30 మధ్య వయస్సు కలిగి వారు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇతర ప్రాంతాల నుంచి తీసుకువస్తున్న కొంత మంది యువతులను వ్యభిచార నిర్వాహకులు మధ్య ఆర్థిక లావాదేవీలు బెడిసికొట్టడం వల్లనే ఈ హత్యలకు దారితీస్తున్నాయనే అనుమానం ఉంది. ఈ నేపథ్యంలో నగర శివార్లలో ఇటీవల జరిగిన ఒక ఘటన కూడా ఈ కోవకు చెందినదే అనే అనుమానాలు పోలీసుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

భూకబ్జా రాజకీయాల్ని తిప్పికొట్టాలి

కాకినాడ కార్పొరేషన్‌లో విజయం మాదే
ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆర్థికశాఖ మంత్రి యనమల

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ): టీడీపీ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు. ఇదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకుల భూకబ్జాలు, అరాచకాలు తెలుసు. ప్రశాంతతకు మారుపేరైన కాకినాడలోను శాంతిభద్రతలకు విఘాతం కల్పించడానికి యత్నిస్తున్నారు. శ్రీకాకుళంలో మైనింగ్ పేరుతో కొండల్ని మింగేసిన ఓ మాజీ మంత్రి, హౌసింగ్‌లో రూ.5వేలకోట్ల అక్రమాలకు పాల్పడిన ఇంకో మాజీ మంత్రి, జగన్ కేసులు ఏ-2 ముద్దాయిగా ఉన్న ఇంకో నేత, చిత్తూరు జిల్లాలో లెక్కలేనన్ని కేసులు ఉన్న ఇంకో నేత.. వీళ్లను కాకినాడ ఎన్నికలకు పంపారు. వాళ్లంతా ఇక్కడ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలనుకుంటున్నారు. వీళ్ల అరాచకాలకు ప్రజలే ఓట్ల రూపంలో బుద్ధి చెప్తారు.. వైసీపీ కుంభకోణాల నేపథ్యం ఉన్న పార్టీ... అని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఎన్నికలపై మంత్రి యనమల ఆంధ్రజ్యోతి ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు.

ప్రశ్న: కాకినాడ ఎన్నికలో మీ ప్రధాన ఎజెండా ఏమిటి?

యనమల: అభివృద్ధే మా ప్రధాన ఎజెండా. టీడీపీ ఈ మూడేళ్లలో చేసిన అభివృద్ధి వైపే ప్రజలు మొగ్గుచూపుతారు. అభివృద్ధిని అడ్డుకునే అరాచక శక్తులను ఎవరూ సపోర్టు చేయరు.

ప్రశ్న: వైసీపీ నేతల కొన్ని వర్గాలను భయపెడుతున్నట్టు టీడీపీ నేతలు చెప్తున్నారు?

యనమల: ఔను. నగరంలో మెయిన్‌రోడ్డులో ఒక వర్గాన్ని ఇప్పటికే భయపెట్టారు. ఆ వర్గంతోపాటు.. ఇతర సెన్సిటివ్‌గా ఉండే వర్గాలనూ భయపెట్టి ఓట్లు వేయించుకోవాలనుకుంటున్నారు. దీనిపై ఎస్పీకి, ఎన్నికల కమిషన్‌కి సమాచారం ఇచ్చాం.

ప్రశ్న: కాకినాడను స్మార్ట్‌సిటీగా ఎంపిక చేయడం మీకెంతవరకు ఉపయోగపడుతుంది?

యనమల: కాకినాడను స్మార్ట్‌సిటీగా కేంద్రం ఎంపిక చేసింది. ఇప్పటికే రూ.400 కోట్లు ఖర్చుచేసి అభివృద్ధి చేశాం. మరో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతాం. చేసిన అభివృద్ధిని కాకినాడ ప్రజలు గుర్తిస్తున్నారు. ఇది మాకు బాగా ఉపయోగపడుతుంది.

ప్రశ్న: మీకు పోటీగా వైసీపీ కూడా ఆ పార్టీ రాష్ట్ర నేతల్ని రంగంలోకి దింపింది?

యనమల: కాకినాడ ఎన్నికలకు వచ్చిన వైసీపీ నాయకులు ఎలాంటివారో ప్రజలు గమనిస్తున్నారు. జగన్ కేసుల్లో ఏ-2గా ఉన్న నేత వాళ్ల ఎన్నికలకు వ్యూహకర్త. శ్రీకాకుళంలో మైనింగ్ మాఫియాతో కోట్లకు కోట్లు కొల్లగొట్టిన నేత, వైఎస్ కేబినెట్‌లో ఉన్నపుడు పేదలకు దక్కాల్సిన 14లక్షల ఇళ్లలో రూ.5వేల కోట్లు కొట్టేసిన లిక్కర్ మాఫియా నేత ఇంకొకరు, చిత్తూరు జిల్లాలో లెక్కలేనన్ని కేసులు ఉన్న నేత ఒకరు.. ఇదీ వారి చరిత్ర. వైసీపీలో దాదాపు అంతా ఇలాంటి వాళ్లే ఉన్నారు. కాకినాడ ప్రజలు శాంతికాముకులు. అరాచకాలు, అశాంతి, అలజడులను వ్యతిరేకిస్తారు. అందుకే మేం మెజార్టీతో గెలుస్తాం.

ప్రశ్న: కాకినాడలో వైసీపీ నేతల భూకబ్జాలపై ప్రచారం చేస్తున్నట్టున్నారు?

యనమల: వాళ్లు కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేలుగా ఉన్నపుడు కాకినాడలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల్ని కబ్జా చేశారు. భూమికి భూమి వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారు. అందుకే కాకినాడ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం.

ప్రశ్న: కాకినాడ ఓటర్లకు మీ విజ్ఞప్తి ఏమిటి?

యనమల: 2014 ఎన్నికలలో జగన్ తల్లి విజయమ్మ పోటీచేసినపుడు విశాఖపట్నం ఓటర్లు విజ్ఞతతో ఓటువేశారు. విశాఖలో ఆమెను గెలిపిస్తే భూకబ్జాదారులు తిష్టవేస్తారన్న భయంతో వారంతా ఆ నిర్ణయం తీసుకున్నారు. ఇపుడు కాకినాడ ఓటర్లకు అదే విజ్ఞతతో మాకు సపోర్టు చేయమని అభ్యర్థిస్తున్నాం. ఇక్కడ వైసీపీ తరపున ప్రచారానికి వచ్చిన నేతల చరిత్ర చూస్తేనే ఏం జరుగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అరాచకశక్తులను ప్రోత్సహించవద్దని మా పార్టీ తరపున విస్తృత ప్రచారం చేపడతాం.

ఆర్టీసీ ప్రయాణికులకు రాయితీ పథకాలు..


కోటనందూరు: ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో అనేక రాయితీలను అందిస్తోంది. అనేక పథకాలు అమలులో ఉన్నాయని తుని ఆర్టీసీ డిపో మేనేజరు జి. సీతారామకృష్ణ తెలిపారు. ఇందులోభాగంగా వనితా ఫ్యామిలీకార్డు, నవ్యక్యాట్ కార్డు, విహారీకార్డు, వికలాంగులకు ఉచిత బస్‌సౌకర్యం వంటి పథకాలతో ఆర్టీసీ ప్రజల ముందుకు వెళ్తోందని, ఈ పథకాలపై ఆర్‌టీసీ గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా కార్డుల వివరాలు ఈవిధంగా ఉన్నాయి.



సీతారామకృష్ణ, ఆర్టీసీ డీఎం, తుని

విహారీకార్డు(విహారయాత్రల కోసం)

ఈ కార్డుతో అన్ని నాన్ ఏసీ బస్సుల్లో ఏడు రోజుల పాటు టిక్కెట్టు చార్జీలో 50శాతం రాయితీతో రాష్ట్రమంతటా ఎన్నిసార్లైనా ప్రయాణించవచ్చు. కార్డు ధర రూ.600 మాత్రమే.



నవ్యక్యాట్ కార్డు

ఈ కార్డుతో అన్ని నాన్ ఏసీ బస్సుల్లో టిక్కెట్టు చార్జిలో పది శాతం రాయితీతో ఏడాదిపాటు రాష్ట్రమంతటా ప్రయాణించవచ్చు. కొత్తకార్డుపై రూ.1.75లక్షలు, రెన్యువల్ కార్డుపై రూ.2లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉంది. కార్డు ధర రూ.250, రెన్యువల్ కార్డు ధర రూ.150, యాడ్ ఆన్ రూ.100 ఉంటుంది.

వనితా ఫ్యామిలీ కార్డు

తెల్లరేషన్ కార్డుదారులకు రూ.100కే వనితా ఫ్యామిలీ కార్డు ఇస్తారు. ఈ కార్డుతో టిక్కెట్ చార్జిలో 10శాతం రాయితీ రెండేళ్లపాటు రాష్ట్రమంతటా ప్రయాణించవచ్చు. రూ.5లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం కలదు. అదనపు కుటుంబ సభ్యులకు కార్డు ధర రూ.20 మాత్రమే.

వికలాంగులకు ఉచిత బస్ పాస్‌లు: రాష్ట్రమంతటా తెలుగు వెలుగు ఎక్స్‌ప్రెస్, డీలక్స్, బస్సుల్లో 50శాతం రాయితీతో తిరగవచ్చు. ఈ ఎంపికకు సదరమ్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జెరాక్స్, రెండు ఫొటోలు ఇవ్వాలి.

సీజనల్ టిక్కెట్లు: 20రోజుల చార్జితో 30రోజుల ప్రయాణం చేయొచ్చు.

ఆంధ్రజ్యోతి
13
జగ్గంపేట
బుధవారం 23/ 8/ 2017
జగ్గంపేట । గండేపల్లి । కిర్లంపూడి । గోకవరం

ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

గోకవరం: సినీనటుడు చిరంజీవి 62వ పుట్టినరోజు వేడుకలు గోకవరంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్టీస్ కాంప్లెక్స్ సమీపంలో చిరు అభిమానులు భారీ కేక్ కట్ చేశారు. అభిమానులు మాట్లాడుతూ రానున్నకాలంలో చిరంజీవి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాక్షించారు.



వైద్యుల పోస్టును భర్తీ చేయాలి



మాట్లాడుతున్న నవీnx కుమార్

గోకవరం రోడ్డులో బ్రాందీషాపు తొలగిస్తాం

జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్

జగ్గంపేట: స్థానిక గోకవరం రోడ్డులోని బ్రాందీ షాపును త్వరలో తొలగిస్తామని జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ హామీ ఇచ్చినట్టు స్థానికులు తెలిపారు. గోకవరం రోడ్డులో సాయిబాబా గుడి పక్కనే ఉన్న బ్రాందీ షాపును తొలగించాలని కోరుతూ స్థానికులు కొత్త నాగ పండు, దుర్గారావు, అడ్డాల శ్రీను, వీరబాబు, శ్రీను, మారి శెట్టి వీరభద్రరావు, నెహ్రూకాలనీ వాసులు కలిసి మంగళవారం జడ్పీ చైర్మన్ నవీన్‌కుమార్, వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రాన్ని కలిశారు. జడ్పీ చైర్మన్ నవీన్‌కుమార్ స్పందించి జనావాసాల మధ్య ఉన్న మద్యంషాపులను ప్రభుత్వం తొలగించమని ఆదేశించిందని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

కట్న వేధింపులపై కేసు నమోదు

కిర్లంపూడి: మండలంలోని చిల్లంగికి చెందిన బుద్దా పోసమ్మ భర్త బుద్దా వీరవెంకటరమణ, అత్తమామలు, తోటికోడలు కట్నం తేవాలని వేధించడంతో మంగళవారం కిర్లంపూడి పోలీసులను పోసమ్మ ఆశ్రయించింది. ఎస్ఐ బాలాజీ కేసు నమోదుచేసి దరాప్తు చేస్తున్నారు.



ధర్నా చేస్తున్న వైసీపీ నాయకులు

గోకవరం: గోకవరం ప్రభుత్వాసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నాయకులు మంగళవారం ఆసుపత్రి ముందు ప్రధానరహదారిపై ధర్నా, బైఠాయించారు. ఆందోళనకు నాయకత్వం వహించిన వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ మాట్లాడుతూ గతంలో తోట నరసింహం మంత్రిగా పని చేసిన సమయంలో ఈ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు శిలాఫలకం వేశారేగానీ ఆసుపత్రిని ఆ స్థాయికి తీసుకెళ్లలేదన్నారు. ఆసుపత్రిలో ప్రధాన వైద్యులు ఎవరూ లేక సిబ్బంది చేసే చికిత్సతోనే సరి పెట్టుకోవాల్సి వస్తోందన్నారు. కనీసం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఆసుపత్రిలో జరగడం లేదని ఆవేదన చెందారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను నియమించడంతోపాటు రెగ్యులర్ ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎఫ్ఎన్ఓ, రేడియాలజిస్ట్‌లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులు ప్రధాన రోడ్డుపై ఆందోళన చేపట్టడం వల్ల వాహనాల రాకపోకలు సుమారు గంట సేపు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న కోరుకొండ సీఐ మధుసూదనరావు, ఎస్ఐ తిరుమలరావు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో చర్చించారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసేవిధంగా సంబంధింత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడంతో వైసీపీ నాయకులు తమ ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముత్యం నాని, కర్రి సూరా రెడ్డి, దాసరి ధర్మరాజు, బొర్రా రాజేష్, మహ్మాద్‌రఫీ, దాకారపు ధర్మరాజు, మండా నాగేశ్వరరావు, మచ్చా మొహన్, బదిరెడ్డి రెడ్డయ్య, ఎస్‌కె.ఆలీషా, గోసిశెట్టి వాసు, పల్లెల రామకృష్ణ, బత్తిన గొల్లబాబు, సుంకర చిన్ని, బొడ్డపాటి వీరచంద్రం తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న చిత్రం



జగ్గంపేటలో కురుస్తున్న వర్షాలు..

తడిసిముద్దయిన జనం

జలమయమైన రహదారులు

జగ్గంపేట/గండేపల్లి: జగ్గంపేట, గండేపల్లిలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉద యం నుంచి ఎండ కాయడం ఉక్కపోతకు గురైన ప్రజలు సాయంత్రం కురిసిన భారీ వర్షంతో ప్రజలు తడిసి ముద్దయ్యారు. విద్యార్థులు, మహిళలు, వ్యాపారులు వర్షంలో తడుస్తూ పనులు చక్కబెట్టుకున్నారు. గంటపాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలన్నీ ఉధృతంగా ప్రవహించాయి. వర్షంతో ప్రజలు సేదతీరగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



గండేపల్లిలో..



కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం నిరాకరించడాన్ని కాపులు వ్యతిరేకిస్తున్నారు. ముద్రగడకు మద్దతుగా పలువురు కాపులు సంఘీభావం తెలిపారు. ఆయనకు మద్దతు పలికేందుకు మహిళలు, కాపులు కిర్లంపూడి తరలివచ్చారు.

- కిర్లంపూడి





మూసివేసిన బ్యాంకు

మూతబడిన బ్యాంకులు

జగ్గంపేట/కిర్లంపూడి/గండేపల్లి: ప్రభుత్వ రంగ బ్యాంకులు విలీనాలు, ప్రైవేటీకరణ, బడా పారిశ్రామిక వేత్తల నుంచి బాకీలు వసూలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యునైటెడ్ ఫారమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్ బంద్‌కు పిలుపు నిచ్చింది. జగ్గంపేట ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకులు మూసివేశారు. కిర్లంపూడి, గోనేడలో ఆంధ్రా బ్యాంకులు మూతబడ్డాయి. గండేపల్లిలో పలు బ్యాంకులు మూసివేశారు. దీంతో బ్యాంకు లావాదేవీల కోసం వచ్చిన ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

గండేపల్లి: రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొని ఓ వ్యక్తి గాయపడినట్టు మంగళవారం స్థానికులు తెలిపారు. రాజమహేంద్రవరంలోని కాతేరు చెందిన సతీష్ వ్యక్తిగత పనుల మధ్య విశాఖ జిల్లా నర్సీపట్నం వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి వస్తూ గండేపల్లి మండలం తాళ్లూరు శివారు డాబా వద్ద ఆగాడు. అక్కడ తెలిసిన వారిని కలవడానికి రోడ్డు దాటుతుండగా రాజమహేంద్రవరం నుంచి వస్తున్న బైక్ అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడి తలకు, మోకాలుకు గాయాలయ్యాయి.



శిక్షణ ఇస్తున్న చిత్రం

చాత్తాద శ్రీ వైష్ణవులకు ఉచిత శిక్షణ

గండేపల్లి: చాత్తాద శ్రీవైష్ణవులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్టు జియ్యన్న మఠం వంశీకులు, ప్రధానర్చకులు పొడుగు ప్రసాద్ తెలిపారు. మండలంలోని తాళ్ళూరు జియ్యన్నమఠం ఆలయ మండపంలో వైష్ణవులకు ప్రతీ మంగళవారం పూజలు, వివాహాలు, వ్రతాలు చేసేందుకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. భోజన సదుపాయం కల్పిస్తున్నామని, ప్రతీ మంగళవారం శిక్షణ ఉంటుందని తెలిపారు.

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీnx -1	ఆనందోబ్రహ్మ
స్క్రీnx -2	జయ జానకి నాయక
రాజవేణి	ఫిదా
కృష్ణవేణి	గౌతమ్‌నంద
వెంకటరత్నం	మోహనరంగా
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

రుణాల కోసం ఇంటర్వ్యూలు

జగ్గంపేట/కిర్లంపూడి: కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. జగపతినగరం, కిర్లంపూడి, చిల్లంగి, వేలంక, సింహాద్రిపురం గ్రామాలకు చెందిన దర ఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. బుధవారం కాపులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో అడపా వెంకటలక్ష్మి తెలిపారు. జగ్గంపేటలో 22న జరగాల్సిన కార్పొరేషన్ ఇంటర్వ్యూలు ఈ నెల 24న ఆయా బ్యాంకుల పరిధిలో నిర్వహిస్తామని ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు.





పిఠాపురం భోగాపురంలో చనిపోయిన గేదెలు

విద్యుదాఘాతంతో గేదెల మృతి

పిఠాపురం రూరల్: మండలంలోని భోగాపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం విద్యుదాఘాతంతో రెండు గేదెలు మరణించాయి. మర్రిచెట్టు సెంటర్‌లో వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి పాలింక అప్పన్నకు చెందిన గేదెలు మృత్యువాత పడ్డాయి. పలుమార్లు విద్యుత్ తీగలు సరిచేయాలని అధికారులను కోరినా స్పందించలేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. అక్కడకు వచ్చిన విద్యుత్ అధికారులను పలువురు నిలదీశారు. శాఖాపరంగా నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

బాలుడి మృతిపై నివేదిక సమర్పించండి

ఏపీ మానవ హక్కుల సంఘం

దేవీచౌక్: ఇటీవల జిల్లాలోని కొత్తపల్లి మండలం శ్రీరాంపురం శివారు ముమ్మివారిపోడులో పాఠశాల బస్సు కిందపడి మరణించిన శివ సుబ్రహ్మణ్యం(4) విషయంలో దర్యాప్తు చేసి సమగ్ర నివేదిక సమర్పించాల్సిందిగా రాజమహేంద్రవరం పోలీసులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవహక్కుల సంఘం ఆదేశించినట్లు న్యాయవాదులు జి.అచ్యుత రావు, జి.ఉషారాణి తెలిపారు. ఈ సంఘటనపై తాము చేసిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఏపీహెచ్‌ఆర్సీ ఈ ఆదేశాలు జారీ చేసిందన్నారు. క్లీనర్ లేకుండా బస్సు నడుపుతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని, జిల్లాలో క్లీనర్ లేకుండా పాఠశాల బస్సులు నడపకుండా అధికారులను ఆదేశించాలని కోరామన్నారు. పేదవారైన బాలుడి కుటుంబానికి తగిన ఆర్థికసాయం చేసేలా చూడాలని సంఘాన్ని కోరామన్నారు.

వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: కంబాలచెరువు సమీపంలో మంగళవారం ఒక వృద్ధుడు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. కంబాలచెరువు సెంటర్ వద్దకు వచ్చిన ఆ వృద్ధుడు ఒక్కసారిగా పురుగుల మందు తాగాడు. దీన్ని గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించగా, ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నారు. అతడు వివరాలు తెలియాల్సి ఉంది. త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వింత దూడ జననం

ద్రాక్షారామ: ద్రాక్షారామలో మంగళవారం ఆని రామయ్య కాపు అనే రైతుకు చెందిన గేదెకు వింత దూడ జన్మించింది. దూడ మెడ పొడవుగా మేకపోతును పోలి ఉంది. అదే విధంగా నాలుగు కాళ్లు ముడుచుకుని ఉన్నాయి. జన్యుపరమైన లోపాల కారణంగా ఈవిధంగా దూడలు జన్మిస్తుంటాయని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ అడబాల నాగశ్రావణి అన్నారు.



లోకల్ స్టేటస్ సర్టిఫికెట్ల జారీకి లైన్ క్లియర్

తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ప్రభుత్వ ఆదేశాలు

రంపచోడవరం: పలు అంశాలలో స్థానికతే ప్రాధాన్యంగా సాగుతున్న నియామకాలు, ఇతర కార్యక్రమాలలో ప్రయోజనాలను పొందేందుకు అభ్యర్థులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో మాదిరిగా రెవెన్యూ అధికారుల నుంచి నివాస, శాస్వత నివాస ధృవీకరణాలు పొందడం సాధ్యం కాకపోవడంతో అనేక సందర్భాలలో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. అభ్యర్థులు ఒకే ప్రాంతంలో 6 నుంచి 10 తరగతి వరకూ చదివితే అదే స్థానికత అని ప్రభుత్వం నిర్దేశించింది. ఒకే ప్రాంతంలో చదవని వారు ఈ విధమైన ఫలితాన్ని పొందలేకపోతున్నారు. దీంతో ప్రభుత్వం వీరి విషయంలో పునరాలోచించి భూ పరిపాలనా కమిషనర్ సిఫార్సుల మేరకు రెవెన్యూ కార్యాలయాల నుంచి లోకల్ స్టేటస్ ధృవీకరణలను పొందే వెసులుబాటును కల్పించింది. మంగళవారం రెవెన్యూ శాఖ ద్వారా జీవో నెం.381తో ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీ చేసింది. దీని ప్రకారం కలెక్టర్లు తహసీల్దార్లకు తగిన మార్గదర్శకాలను జారీ చేయడంతో ఈ ధృవీకరణలను పొందే అవకాశం కలుగుతోంది.



వీడియో సమావేశంలో పాల్గొన్న జేసీ మల్లికార్జున

నీటితీరువా వసూళ్లను ముమ్మరం చేయాలి

కలెక్టరేట్: మీసేవా దరఖాస్తుల పరిష్కారం, నీటితీరువా తదితర చార్జీల వసూళ్లను ముమ్మరం చేయాలని రాష్ట్ర భూపరిపాలన ముఖ్య కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠ రెవెన్యూ అధికారులను కోరారు. మంగళవారం రాష్ట్ర భూపరిపాలన ముఖ్య కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ జాయింట్ కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి వివిధ రెవెన్యూ అంశాల లక్ష్యసాధన ప్రగతిని సమీక్షించారు. ఇందులో భాగంగా కౌలు రైతులకు రుణ అర్హత కార్డుల జారీ, విద్యార్థుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం కింద ధృవపత్రాల సత్వర జారీ, రెవెన్యూ-రిజిస్ట్రేషన్ శాఖల రికార్డుల ఇంటిగ్రేషన్, అప్‌డేషన్, ఈ-క్రాప్ బుకింగ్, ఎఫ్‌ఎంబీ డిజిటలైజేషన్, ఆక్రమణల రెగ్యులరైజేషన్, వీఆర్‌వోల నుంచి డిప్యూటీ తహసీల్దార్ వరకూ సీనియారిటీ జాబితాల క్రోడీకరణ తదితర అంశాలను ఆయన సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున ఆయా సమీక్షాంశాల సాధనలో జిల్లా ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో నందిని సలారియా, డీఆర్వో ఎం.జితేంద్ర, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఏడీ నూతన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ క్రీడాకారుడిని అభినందిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

జాతీయ క్రీడాకారుడిని సత్కరించిన డీఎస్పీ

రామచంద్రపురం: బాస్కెట్‌బాల్ ఇండియా జట్టుకు ఎంపికైన పట్టణానికి చెందిన అవారీ సాయిపవన్‌కుమార్‌ను డీఎస్పీ ఎన్‌బీఎం మురళీకృష్ణ అభినందించారు. కృత్తివెంటి డిగ్రీ కళాశాలలో చదువుతున్న పవన్ కుమార్ అండర్ 17 బాస్కెట్‌బాల్ ఇండియా జట్టుకు ఎంపికైన సంగతి తెల్సిందే. ఈనేపథ్యంలో మంగళవారం ఆయన కార్యాలయంలో జట్టుకు ఎంపికైన పవన్‌కుమార్‌కు దుశ్శాలువాకప్పి జ్ఞాపికను అందజేసి సత్కరించారు. డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ కే.శ్రీధర్ కుమార్, ఎస్‌ఐ నాగరాజులు అతనికి రూ.5 వేల నగదు పురస్కారాన్ని అందించి అభినందించారు. వచ్చేనెలలో ఇండోనేషియాలో జరిగే ఏషియన్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవాలని డీఎస్పీ అతన్ని అభినందించారు. కార్యక్రమం లో బీస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గన్నమని చక్రవర్తి, సభ్యుడు సలాది వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

టైరు పేలి అదుపుతప్పిన కారు..తప్పిన ముప్పు

రాజమహేంద్రవరం సిటీ: వేగంగా వెళుతున్న కారు ముందు టైరు పేలి అదుపు తప్పి రోడ్డు డివైడర్ ఎక్కింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి 8.40 గంటలకు చోటుచేసుకుంది. రాజమహేంద్రవరం సీతంపేట వాటర్ ట్యాంకుల రోడ్డులో ఏపీ05సీడబ్ల్యు5369 నెంబరు గల కారు పేపరు మిల్లు రోడ్డు నుంచి వస్తూ సీతంపేట వాటర్ ట్యాంకుల వద్ద మలుపు తిరుగుతుండగా ఆ కారు ముందు టైరు పేలి అదుపుతప్పి డివైడరు పైకి ఎక్కేసింది. ఈ సంఘటనలో అక్కడ జన సంచారం లేకపోవడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. కారులో ఉన్న వారు క్షేమంగా బయటపడ్డారు. దీంతో పలువురు ఊపిరిపీల్చుకున్నారు.

బ్యాంకుల సమ్మె

గంగవరం: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన సమ్మెతో గంగవరంలోని స్టేట్‌బ్యాంకు మంగళవారం మూత బడింది. బ్యాంకు పనులపై లోతట్టు ప్రాం తాల నుంచి మండల కేంద్రానికి చేరుకున్న పలువురి బ్యాంకు మూసివేయడంతో నానా అవస్థలు పడ్డారు.


గంగవరంలో మూతపడ్డ స్టేట్ బ్యాంకు

ఈదురుగాలులకు నేలకొరిగిన వృక్షాలు


రాజవొమ్మంగిలో ఈదురు గాలులకు రోడ్డుపై నెలకొరిగిన వృక్షాలు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగిలో మంగళవారం వీచిన ఈదురుగాలులకు పలుచోట్ల రోడ్లపై చెట్లు నేలకొరగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్పటివరకు తీవ్ర ఎండతో అల్లాడిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడి గాలులు వీచడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈదురుగాలులు వీచడంతో రోడ్లకు అడ్డంగా చెట్లు పడటంతో రాకపోకలు నిలిచి పోవడంతో తీవ్ర అవస్థలు పడ్డారు. స్థానికులే ఈచెట్లను తొలగించారు. విద్యుత్ తీగలపై చెట్లు పడటంతో కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

నాబార్డు సేవలు అభినందనీయం: పీవో


సమావేశంలో మాట్లాడుతున్న పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: గిరిజన ప్రాంతాల్లో నాబార్డు కన్సల్టెన్సీ సర్వీసెస్ (నాబ్‌కాన్స్) గిరిజనులకు చేస్తున్న సేవలు అభినందనీయమైనవని ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పీఎంఆర్‌సిలో 8 సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలకు సంబంధించి జోనల్ స్థాయి నాబ్‌కాన్స్ బృంద సభ్యుల సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజన ఉపప్రణాళిక అమలు పర్చడానికి, అందులో భాగస్వాములైన విభాగాల్లో సరైన రీతిలో నిధులు వెచ్చిస్తున్నదీలేనిది సమగ్రంగా పరిశీలించడం ద్వారా గిరిజన సంక్షేమ శాఖకు నాబ్‌కాన్స్ ఎంతగానో దోహదపడుతోంద న్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు సహాయ పునరావాసం-రీసె టిల్‌మెంట్ అంశాల్లోని సామాజిక ఇంజనీరింగ్ విభాగాల్లో నాబ్‌కాన్స్ సహకారం అందించిందన్నారు. నిర్మాణాత్మకమైన పనులు గిరిజన సంక్షేమశాఖ అనుకున్న రీతిలో చేపట్టాలన్నారు. గిరిజన సాధికారత సాధనలో గిరిజనుల ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య తదితర అంశాలలో కీలక భూమిక అధికారుల సమన్వయంతో పోషించాల న్నారు. సమగ్ర శిశు అభివృద్ధి సేవలు, ఆర్థిక అక్షరాస్యత గిరిజనుల్లో పెంపొందించడం, గ్రామీణ కొనుగోలు శక్తి పెంచడం ద్వారా ఆర్థిక స్వావలంబన దిశగా చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఉపాధి అవకాశాల కల్పన, స్వయం ఉపాధి అవకాశాల కల్పన ద్వారా గ్రామీణ సౌభాగ్య విస్తరణకు పాటుపడాలన్నారు. రైతు సంక్షేమమే పరమావధిగా భావించి వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదల, వ్యవసా యానుబంధ రంగాల ద్వారా గిరిజన రైతులు ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపట్టి ఆరోగ్యభద్రత కల్పిస్తూ గిరిజనుల ఆర్థిక ప్రగతి కి కృషి చేసేలా చర్యలకు సమన్వయం వహించాలన్నారు. కార్యక్ర మంలో నాబ్‌కాన్స్ సమన్వయాధికారి జి.నాగభూషణం, వైస్ ప్రెసి డెంట్ మల్కిత్‌సింగ్, అరుణ్‌కుమార్, బృంద సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలతో సంక్షోభంలో వ్యవసాయ రంగం

రైతు సంఘం డివిజన్ కార్యదర్శి తిలక్

వరరామచంద్రపురం: కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని అనాలోచిత నిర్ణయాల కారణంగా భవిష్యత్‌లో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడే అవకాశం ఉందని రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బీబీజి తిలక్ అన్నారు. రేఖపల్లిలో సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 29న హైదరాబాద్‌లో చైనా నాయకత్వంలో 16 దేశాలు ఆర్‌సీఈపీ ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. దీనికారణంగా గతంలో విదేశీ ఉత్పత్తులపై మనదేశం వేసే పన్ను సుంకాన్ని 17 శాతానికి తగ్గించాలన్నారు. ఈప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఇదే కొనసాగితే మన దేశ వ్యవసాయ ఉత్పత్తులు మన దేశంలోనే అమ్ముడు పోకపోగా పొరుగు దేశాల ఉత్పత్తులు అమ్ముడుపోయి ఇక్కడ వ్యవసాయ రంగం గందరగోళంలో పడే అవకాశం ఉందన్నారు. డబ్ల్యూటీ ఒప్పందం ప్రకారం 363 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయ్యేది, దీనిద్వారా మనదేశం నుంచి ఇతర దేశాలకు 100లక్షల టన్నుల పంచదారను ఎగుమతి చేసుకునే అవకాశం ఉండేదన్నారు. సమావేశంలో రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు కారం శిరమయ్య, ఏపీ రైతు సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్, మండల నాయకులు బొప్పెన కిరణ్‌కుమార్, పూనెం సత్యనారాయణ, పొడియం శ్రీరామూర్తి, తెలగాని వెంకన్న, గూటాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సత్యదేవుని మఖ నక్షత్ర పూజలు

అన్నవరం: అన్నవరం సత్యనారాయణ స్వామి జన్మ నక్షత్రమైన మఖ సందర్భంగా మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున స్వామి వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరింపచేసి విశేష అలంకరణ చేశారు. చతుర్వేద పారాయణ, ఆయుష్ హోమం నిర్వహించారు. స్వామివారికి విశేష పదార్థాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

మెనూలో లోపాలు తలెత్తితే చర్యలు తప్పవు


ఆశ్రమ పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న తహసీల్దార్

వై.రామవరం: వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే మెనూలో ఎటువంటి లోపాలు తలెత్తినా చర్యలు తప్పవని తహసీల్దార్ ఎండీ యాసఫ్‌జిలానీ హెచ్చరిం చారు. మంగళవారం ఆయన బండిగడ్డ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. పాఠశాల లోని పలు రికార్డులు పరిశీలించి, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించి, కూరగాయలు, పప్పుదినుసులు, కోడిగుడ్ల నాణ్యతను పరి శీలించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ఉపా ధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహ సీల్దార్ కార్యాలయ సీనీ మహ్మద్‌పాషా, వీఆర్వో, వీఆర్ ఏలు, హెచ్‌ఎం బాలయ్య, వార్డెన్ మల్లికార్జునరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రెండో రోజు టెలీకాన్ఫరెన్స్


టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

వై.రామవరం: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం రెండో రోజు ఉపాధ్యాయుల టెలీకాన్ఫరెన్స్ కొనసాగింది. ఎంఈవో ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పలుఅంశాలపై అవగాహన కల్పిం చారు. నూతన విద్యా విధానాన్ని అనుసరించి విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అన్ని బోధనాంశాల్లోను విద్యార్థులు సామర్థ్యాలు మెరుగుపడేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమైన రీతిలో బోధించాలని సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఎస్‌ఈ ఆర్టీలు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు: మండలంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ప్రసాద్‌బాబు తెలిపారు. ఆరు నుంచి పదో తరగతి వరకు హిందీ మినహా మిగిలిన బోధనాంశాలకు సంబం ధించిన ఉపాధ్యాయులంతా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

ఫిజియోథెరపీ సేవలు



ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్న దృశ్యం

గంగవరం: సర్వశిక్షాభియాన్ ద్వారా మండలంలో నెల్లిపూడిలో పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఫిజియోథెరపీ సేవలు అందించారు. నెల్లిపూడి భవిత కేంద్రంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో ఫిజియో థెరపిస్టు వెంకటరమణ 18మంది ప్రత్యేకావసరాల గల విద్యార్థులకు వైద్య సేవలందించారు. కార్యక్ర మంలో ఐఆర్టీలు లచ్చిబాబు, ఉదయ్‌శంకర్ ఉన్నారు.

భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలి: ఎస్ఐ


గ్రామస్థులతో మాట్లాడుతున్న జడ్డంగి ఎస్ఐ నాగార్జున

రాజవొమ్మంగి: నేటి యువత అసాంఘిక కార్యక్రమాల వైపు దృష్టి సారించకుండా, భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని జడ్డంగి ఎస్ఐ కేవీఎన్ నాగార్జున అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ పరిధి లోని చెరుకుంపాలెం పంచాయతీ కొత్తవెలగలపాలెంలోని గ్రామస్థులు, యువకులను ఆయన ప్రత్యేకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. ఉత్సవాల పేరుతో కోడి పందాలు, పేకాట, గుండాట, చిత్తులాట వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నాటుసారా అమ్మకాలు, బెల్ట్‌షాపుల నిర్వహణతో భవిష్యత్‌ను పాడు చేసుకోకుండా, క్రీడలపై దృష్టి సారించాలన్నారు. ఎవరైన అపరిచిత వ్యక్తులు సంచరిస్తే 9490491132 నెంబర్‌కు తెలపాలన్నారు.

రంగురాళ్ల క్వారీ తవ్వితే కఠిన చర్యలు

అడ్డతీగల: అడ్డతీగల సర్కిల్ పరిధిలో రంగురాళ్ల క్వారీలను తవ్వినా, ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ మురళీకృష్ణ వ్యాపారస్తులను హెచ్చరించారు. మంగళవారం తపస్సుకొండ ఏరియాలో ఉన్న రంగురాళ్ల క్వారీలను తనిఖీలు చేశారు. రంగురాళ్ల క్వారీలు తవ్వకాలు సాగిస్తే వారి ప్రాణాలు ప్రమాదకరమన్నారు. ఏజెన్సీలోని గిరిజనులు రంగురాళ్ల క్వారీల జోలికి వెళ్లొదని హితవు పలికారు. ఎవరైనా వ్యాపారస్తులు రంగు రాళ్ల తవ్వకాలను ప్రోత్సహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.


రంగురాళ్లక్వారీను పరిశీలిస్తున్న సీఐ మురళీకృష్ణ



బీఎస్ఎన్ఎల్ ఫోన్ల మూగనోము

డొంకరాయి: డొంకరాయిలోని బీఎస్ఎన్ఎల్ ఫోన్లు రెండురోజులుగా పనిచేయడం లేదు. సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ల్యాండ్ లైన్లు, టూజీ నెట్‌వర్క్, సెల్‌ఫోన్లు ఆదివారం రాత్రి నుంచి మూగనోము పట్టగా త్రీజీ నెట్‌వర్క్ ప్రతి 5నిమిషాలకు వస్తూపోతూ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. రంపచోడవరంలోని బీఎస్ఎన్ఎల్ అధికారులకు ఇక్కడి సమస్య గురించి విన్నవిస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ఇంటర్‌నెట్ సదుపాయం నిలిచిపోవడంతో బ్యాంక్, పోస్టాఫీసుల్లో డిజిటల్ సేవలన్నీ నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసరంగా ఫోన్ చేయవలసిన వారు ఈమెయిల్స్ పంపాల్సిన వారు, ఇక్కడి నుంచి 30కిలోమీటర్లు దూరంలోని మోతుగూడెం, సీలేరు క్యూ కట్టవలసి వస్తోంది. ఇప్పటికైనా బీఎస్ఎన్ఎల్ అధికారులు తక్షణ స్పందించి ఈఎక్స్ఛేంజ్‌లోని లోపాలను సవరించాలని వినియోగారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దేవీపట్నం రెవెన్యూ అధికారులపై ఫిర్యాదు

రంపచోడవరం: తమ భూములకు రావల్సిన నష్టపరిహారాన్ని గిరిజనేతరులు పొందేలా రెవెన్యూ అధికారులు పాల్పడుతున్నారని దేవీపట్నం మండల రైతులు ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం జరగక పోతే ఈనెల 28వ తేదీన రంపచోడవరంలో పర్యటించనున్న శాసన సభ ఎస్టీ కమిటీకి ఫిర్యాదు చేయనున్నట్లు దేవీపట్నం మండలం ఇందుకూరు, ఇందుకూరుపేట, గుబ్బలంపాలెం, పెదభీంపల్లి గ్రామాలకు చెందిన యలగాడ నూకాలమ్మ, యలగాడ ఏడుకొండలు, ధరుముడు కాంతమ్మ, పల్లాల అబ్బాయిరెడ్డి, పాయం వీరపుదొర, వడ్డి పరదేశిలు తెలిపారు.

నకిలీ ఎస్టీ ధ్రువ పత్రాల జారీపై చర్యలు తీసుకోవాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను



మాట్లాడుతున్న కుంజా శ్రీను

ఎటపాక: నకిలీ ఎస్టీ ధ్రువ పత్రాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ గతంలో ఎటపాక తహసీల్దార్ కార్యా లయం నుంచి అనేక మంది గిరిజనేతరులకు నకిలీ ధ్రువ పత్రాలు, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారని శ్రీను ఆరోపించారు. దీనిపై అధికారులు విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీలో కొందరు ఎస్టీ నకిలీ సర్టిఫికెట్లు తీసుకుని ఉద్యోగాలు, ఇతర ప్రయో జనాలు పొందుతున్నారన్నారు. దీంతో ఈప్రాంత గిరిజ నులకు ఉద్యోగాల్లో, ఇతర వాటిలో అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై అధికా రులకు ఫిర్యాదు చేసినా పట్టనట్లు వ్యవహరి స్తున్నారన్నారు. ఈవిషయంపై త్వరలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆదివాసీలకు అన్యా యం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏజెన్సీలో గిరిజనుల భూముల్లో కొందరు గిరిజనేతరులు అధికంగా జామాయిల్ సాగు చేస్తున్నారన్నారు. కార క్రమంలో నాగేశ్వరావు, రాజమ్మ, సత్తెమ్మ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఆంధ్రా బ్యాంక్, జడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణాలకు రెండు రోజులు ఇంటర్వ్యూలు నిర్వహించామని ఎంపీడీవో కేశర్ విజయ తెలిపారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ, ట్రైకార్, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేందుకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. 2016-17, 2017-18 ఏడాది బ్యాంక్ రుణాలకు 347మంది దరఖాస్తులు చేయగా 205మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు. బ్యాంక్ మేనేజర్ గణపతి, ఎంపీడీవో కేశర్ విజయ, జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, ఎంపీపీ కలింకోట సూకరత్నం, వైస్ ఎంపీపీ దంతులూరి శివరామచంద్రరాజు, సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు, బదడనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి పెద్దిరాజు, లబ్బర్తి ఎంపీటీసీ సభ్యుడు మాతిరెడ్డి సామినాయుడు సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఎంపికైన వారి జాబితా త్వరలో ప్రకటిస్తామన్నారు.

పాఠశాలలో సౌకర్యాల కల్పనకు కృషి: జడ్పీటీసీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జడ్పీటీసీ

కూనవరం: కూనవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం స్థానిక జడ్పీటీసీ సభ్యురాలు యడవల్లి కన్యకాపరమేశ్వరి సందర్శించారు. ఈసంద ర్భంగా పాఠశాలలోని సమస్యలను అక్కడి ఉపాధ్యాయు లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావలసిన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈపాఠశాలలో విద్యార్థుల కోసం అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు. కూనవరం, టేకులబోరులోని పలు అంగన్ వాడీ కేంద్రాలను కూడా పరిశీలించారు. ఈకేంద్రాల్లో గర్భిణులకు, చిన్నపిల్లలకు బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పీటీసీ పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఎస్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెటింగ్‌పై అవగాహన



అవగాహన సదస్సులో పాల్గొన్న సభ్యులు

అడ్డతీగల: స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయ ఆవరణలో మండల వ్యవసాయాధికారి గాంధీ అధ్యక్షతన వ్యవసాయ మార్కెటింగ్‌పై రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చేపడుతున్న పద్ధతులను వివరించారు. ప్రస్తుతం ఖరీఫ్ పంట కాలంలో రైతులు పండించే వరి, పత్తి పంటలపై ఆత్మ బ్లాక్ ప్రతినిధి బాబూరావు సూచనలిచ్చారు. పలు గ్రామాల్లో వరిలో యద, ఇతర పద్ధతులపై అవగాహనకు రెండు ప్రదర్శన క్షేత్రాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం, రైతులు పాల్గొన్నారు.

చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



జగ్గంపేటలో చిరంజీవి పుట్టినరోజు వేడుకల దృశ్యం

జగ్గంపేట: స్థానిక జేవీఆర్ సినిమాస్‌లో మంగళవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పవన్‌కల్యాణ్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జేవీఆర్ సినిమాస్ అధినేత జీను మహేష్‌బాబు కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. బాణసంచా కాల్పులతో జేవీఆర్ వద్ద అభిమానులు సందడి చేశారు. కార్యక్రమంలో కొండ్రోతు బుజ్జి, బుదిరెడ్డి శ్రీనివాస్, కూనపురెడ్డి చిన్ని, సందక వాసు, గోకరకొండ అనిల్‌కుమార్, ఏజెంట్లు కృష్ణమోహన్, అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై సామాజిక తనిఖీ

అన్నవరం: ప్రభుత్వ పథకాలైన పించ న్లు, ఉపాధిహామీ చెల్లింపులు, డ్వాక్రా రుణా లు, డీఆర్‌డీఏ అంశాలపై మంగళవారం స్థా నిక పంచాయతీ కార్యాలయం వద్ద సోషల్ ఆడిట్ నిర్వహించారు. కార్యక్రమంలో అర్హులైన వారే ప్రభుత్వ పథకాలు వినియోగించు కుంటున్నారా లేక అనర్హులకు కట్టబెడుతు న్నారా అనే అంశాలపై గ్రామస్థుల నుంచి వి వరాలు సేకరించారు. సర్పంచ్ రాజాల గంగా భవానీ మాట్లాడుతూ అనర్హులు స్వచ్ఛందం గా తప్పుకోవాలని అర్హులకు అవకాశం కల్పిం చాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన వన శాఖాధికారిణి శ్రీవల్లీ, బి.రాంశ్రీనివాస్, మద్దు వీరబాబు పాల్గొన్నారు.

ట్రైకార్ రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు

127మంది లబ్ధిదారుల హాజరు



లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎటపాక: 2017-18 ఆర్థిక సంవత్సరానికి ట్రైకార్ రుణాల ఎంపికకు మంగళవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో లబ్ధిదారులకు స్క్రీనింగ్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో మొత్తం 240 లబ్ధిదారులు ట్రైకార్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా, ఇంటర్వ్యూకు 127మంది గిరిజన లబ్ధిదారులు హాజరయ్యారు. స్క్రీనింగ్ కమిటీ అధికారులు ఆయా లబ్ధిదారుల నుంచి వారు చేపట్టే వ్యాపార యూనిట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొందరు లబ్ధిదారుల వివరాలు, అడ్రస్సులు పక్క మండలం చింతూరులోని బ్యాంకుల పరిధిలోకి వెళ్లినట్లు లబ్ధిదారుల ఆన్‌లైన్ లిస్టులో కన్పించాయి. దీంతో కొందరు గందరగోళానికి గురయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామారావు, ఎంపీపీ పొడియం శ్యామలత, వెలుగు ఏపీఎం గుండె లక్ష్మీ సుధాకర్, సీతా పురం ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ నిశ్చల్, తోటపల్లి ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ మోదీ నాయుడు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దామని ప్రచారం



ప్రచారం చేస్తున్న సంఘం సభ్యులు, విద్యార్థులు, గ్రామస్థులు

రాజవొమ్మంగి: వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలనే పూజిద్దామని రాజవొమ్మంగిలో ప్రచారం నిర్వహించారు. మంగళవారం స్వామి వివేకానంద సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మట్టి విగ్రహాలను పూజించాలని ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మోరు పాదాల గుట్ట ప్రకృతి ఆలయ కమిటీ సభ్యుడు తాటితూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం పెరగకుండా ఉండేందుకు కెమికల్స్‌తో తయారు చేసినవి కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరూ పూజించాలన్నారు. కార్యక్రమంలో గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ఉపాధ్యాయులు బొడారపు కృష్ణ, కె.నాగేశ్వరరావు, గ్రామస్థులు శేషగిరి, బీఎస్ఎన్ గుప్తా, మురళీ, ఈకా శ్రీను, వంశీ, కె.బాబూరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సొమ్ము వచ్చే వరకు విశ్రమించం: ముప్పాళ్ళ



గొల్లఅప్పారావు సెంటర్‌లో నిరసన చేస్తున్నఅగ్రిగోల్డ్ బాధితులు

తుని: అగ్రి గోల్డ్ సంస్థలో డిపాజిట్ చేసిన బాధితుల సొమ్ములు వడ్డీతో సహా ఇచ్చే వరకు విశ్రమించేది లేదని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం గొల్ల అప్పారావు సెంటరలో చైతన్యయాత్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండున్నరేళ్లుగా బాధితుల సొమ్ము రాబట్టేందుకు అనేక పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బాధితులంత ఐక్యమత్యంతో పోరాటం చేస్తేనే సొమ్ములు వస్తాయన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 142 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మ హత్య చేసుకున్నారన్నారు. బాధితులు ఎవరూ ఆత్మ హత్యలకు పాల్పడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధితులకు ప్రతి పైసా ఇచ్చే వరకు పోరాటం ఆగదన్నారు. బాధితులను చైతన్యపర్చి వారి ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఈ నెల 11 నుంచి శ్రీకాకుళం నుంచి ప్రారంభమైన విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో బస్సు యాత్ర పూర్తిచేశార న్నారు. జిల్లాలో రెండు రోజులు పర్యటించి బాధితు లను భవిష్య పోరాటాలకు సిద్ధం చేస్తామన్నారు. బాధితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలను దిగ్బంధం చేసి జాతీయ రహదారుల్లో నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఆత్మ హత్యకు పాల్పడిన బాధితులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. జయసింహ, ఉప ప్రధాన కార్యదర్శి బీవీ చంద్రశేఖర్ రావు, చంద్ర నాయక్, మీసాల సత్యనారాయణ, అంబటి రామకృష్ణ, జి. కృష్ణ ప్రసాద్, ఎంవీవీ సత్యనారాయణ, వై.వ ప్రసాద్ కుమార్, వి.రమణమ్మ, కె.నూకరాజు, శ్రీను, నాగేశ్వరరావు, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

‘హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయం’



కరుటూరి వెంకట శ్రీనివాసరావు

ఉప్పలగుప్తం: హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక రథయాత్ర నిర్వహిస్తున్నట్టు సనాతన ధర్మప్రచార వాగ్గేయకార సంకీర్తనావాహిని సేవాసమితి అధ్యక్షుడు కరుటూరి వెంకటశ్రీనివాసరావు తెలిపారు. మండలంలో ధర్మప్రచార యాత్ర సందర్భంగా మంగళవారం ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడారు. నానాటికీ అంతరించిపోతున్న సనాతన హిందూధర్మాన్ని సంరక్షించే ధ్యేయంతో కర్ణాటకలోని రాయచూర్ జిల్లా టెక్కీనగర్ నుంచి ధర్మప్రచార యాత్ర 2015లో ప్రారంభించారు. అప్పట్లో తాత్కాలికంగా చిన్న వాహనాన్ని వేంకటేశ్వరస్వామి చిత్రాలతో రథంగా రూపొందించారు. అనంతరం బ్యాంకు రుణం ద్వారా ప్రత్యేక రథాన్ని ఏర్పాటుచేసుకున్నారు. ఈ రథయాత్రలో సంకల సుబ్బారావు, సూర్యప్రకాశం దంపతులు తమ పూర్తికాలాన్ని వినియోగిస్తున్నారు. ప్రతిరోజు ఒక గ్రామంలో రథయాత్ర సాగుతుంది. ముందురోజు రాత్రి ఆ గ్రామంలో అన్నమాచార్య సంగీత గానసభ ఉంటుంది. డాక్టర్ శోభరాజ్ వద్ద ప్రత్యేక శిక్షణ పొందిన కరుటూరి శ్రీనివాసరావు అన్నమాచార్య కీర్తనల ఆలాపన చేస్తున్నారు. గ్రామంలో ప్రచారం ముగిసిన అనంతరం గ్రామపెద్దల సంతకాలతో ప్రత్యేక దరఖాస్తును తిరుమల తిరుపతి దేవస్థానానికి సమర్పిస్తారు. ఇప్పటివరకు 489 గ్రామాల్లో ప్రచారం సాగింది. 12 ఏళ్లపాటు ప్రచారం సాగేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. వేసవిలో పిల్లలకు అన్నమాచార్య గీతాలను నేర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రచారానికి అయ్యే మొత్తం ఖర్చులతోపాటు ప్రచారరథానికి తీసుకున్న బ్యాంకు రుణాల వాయిదాలను చెల్లించే విషయంలో భక్తుల సహకారంపైనే ఆధారపడుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయ ధర్మాదాయశాఖ నుంచి శ్రీనివాసరావు సహకారం కోరుతున్నారు. హిందూ సనాతన వాదుల సహకారం లభిస్తే పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో హిందూధర్మప్రచారంతోపాటు అన్నమాచార్య కీర్తనలు ఇంటింటా వినిపించేలా తనవంతు కృషిచేస్తానని శ్రీనివాసరావు అన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

దేవీచౌక్: జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో సెప్టెంబర్ 9న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్. రాజగోపాలరావు తెలిపారు. అదాలత్‌లో కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్, బ్యాంక్, రాజీ పడదగ్గ క్రిమినల్, ప్రీ లిటిగేషన్ కేసుల పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆ రోజు ఉదయం పది గంటలకు కక్షిదారులు, పోలీస్, ఇన్సూరెన్స్, బ్యాంక్, టెలిఫోన్ తదితర అధికారులు తమ న్యాయవాదితో హాజరుకావాలని కోరారు.



గృహ నిర్మాణాలపై సమీక్ష నిర్వహిస్తున్న డిప్యూటీ కలెక్టర్ సునీత

గృహ నిర్మాణాలు ప్రారంభమయ్యేలా కృషి జరగాలి

డిప్యూటీ కలెక్టర్ సునీత

ఉప్పలగుప్తం: మండలంలో గృహనిర్మాణ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు సమన్వయంగా కృషి చేయాలని ప్రత్యేకాధికారి, డిప్యూటీ కలెక్టర్ సునీత సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం గృహనిర్మాణాలపై ఆమె సమీక్ష జరిపారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణపథకం ద్వారా 856 ఇళ్ల మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం 351నిర్మాణదశలో ఉన్నాయన్నారు. మిగిలిన వాటికి సంబంధించి గ్రామాలవారీగా పంచాయతీ కార్యదర్శులు, గ్రామరెవెన్యూ అధికారులు, ఉపాధి హామీ క్షేత్రసహాయకులతో సమీక్ష నిర్వహించారు. కొందరు లబ్ధిదారులు గృహనిర్మాణాలు ఎందుకు ప్రారంభించలేకపోతున్నారనే అంశంపై చర్చ నిర్వహించారు. ఇసుక, ఇటుకలు, సిమెంట్ అందుబాటులో ఉంటాయని, ఈ విషయాన్ని లబ్ధిదారులకు వివరించాలని డిప్యూటీ కలెక్టర్ సూచించారు. సమావేశంలో తహసీల్దార్ సలాది సుబ్బారావు, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకుడు జేఎల్ఎన్ దీక్షితులు, గృహనిర్మాణ సంస్థ డీఈఈ ఇసుకపట్ల రామచంద్రరావు, ఏఈ ఎన్.ప్రసాదరావు, ఈవోపీఆర్‌డీ కేవీఎస్ గౌరీకుమారి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మేడిద వెంకటసీతారామ్ పాల్గొన్నారు.

గణపతి ఉత్సవ కమిటీలతో శాంతి సమావేశం

రాజమహేంద్రవరం సిటీ: గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీలతో ఎస్పీ రాజకుమారి ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం శాంతి సమావేశాన్ని నిర్వహించారు. అర్బన్ ఏఎస్పీ రజనీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజమహేంద్రవరం మత సామరస్యానికి ప్రసిద్ధి గాంచిందని, ఎప్పుడూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలు ఉత్సవాల్లో జరగలేదన్నారు. ఈ నెల 25 నుంచి ఉత్సవాలు ప్రారంభమౌతున్నందున కమిటీలు నగరంలో ట్రాఫిక్, జనజీవనానికి ఇబ్బంది కలగకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. బాణసంచా వినియోగిస్తే అనుమతి తప్పనిసరన్నారు. అనుమతి లేకుండా పందిళ్లు నిర్మించరాదని చెప్పారు. మైకులను ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే ఉపయోగించాలన్నారు. విగ్రహాలు ప్రతిష్ఠించే స్థలంలో 24 గంటలు కమిటీలో ఒకరు ఉండేలా చూసుకుని అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పగలు 55 రాత్రి 45 డెసిబుల్స్ శబ్దానికి మించి లౌడ్ స్పీకర్లు వినియోగించరాదన్నారు. ఏ విధమైన విఘ్నాలు లేకుండా వినాయక చవితిని నిర్వహించుకోవాలని, మత సామరస్యంతో మెలగాలని సూచించారు. తొలుతగా ఏఎస్పీ రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా పోలీసులు జారీ చేసిన నిబంధనలను పాటించాలని సూచించారు. ఉత్సవ కమిటీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఎంవీడీ ఫణిరామ్, సిటీ ప్లానర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా చవితి పందిళ్లు నిర్మించవద్దని, తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. అనంతరం అర్బన్ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వినాయక చవితి ఉత్సవాల నిబంధనలు కరపత్రాన్ని ఎస్పీ రాజకుమారి ఆవిష్కరించారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘిస్తే 0883-2427181 ఎస్పీ ఆఫీస్ 0883 2427166, ఎస్పీ 94407 96502 నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. డీఎస్పీలు రామకృష్ణ, రమేష్‌బాబు, నారాయణరావు, సత్యనారాయణ, వైవీ రమణకుమార్, శ్రీనివాసరావు, సీఐలు రవీంద్రా, మారుతీరావు, చింతాసూరిబాబు, ఎస్ఐలు రాజశేఖర్, నాగబాబు, వెంకటేశ్వరరావు, కార్పొరేటర్‌లు రెడ్డిపార్వతి, తంగెళ్ల హరికిషోర్(బాబి), పాలవలస వీరభద్రం పాల్గొన్నారు.

16 నుంచి దక్షిణ భారతదేశ రైతుయాత్ర

● ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్

అమలాపురం టౌన్: రైతుల సమస్యలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు వివరించే లక్ష్యంతో రెండవ దశ దక్షిణ భారత రైతు యాత్ర సెప్టెంబరు 16 నుంచి తెలంగాణలోని హైదరాబాద్ నుంచి ప్రారంభిస్తున్నట్టు ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్ అన్నారు. తెలంగాణ నుంచి విజయవాడ, అనంతపురం చేరుకుని ఆయా ప్రాంతాలలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం రైతుయాత్ర కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో సాగుతుందని తెలిపారు. సెప్టెంబరు 23న రైతుయాత్ర ముగిస్తామన్నారు. నవంబరు 2న ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న 130 రైతుసంఘాలతో ఢిల్లీకి చేరుకుని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. అమలాపురం అంబేద్కర్ భవన్ వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఏఐకే ఎస్‌సీసీ ఆధ్వర్యంలో తొలిదశలో మధ్యప్రదేశ్ నుంచి ప్రారంభించిన రైతుయాత్ర ఢిల్లీ వరకు చేపట్టామన్నారు. స్వామినాదన్ కమిషన్ సిఫారసులను అమలుచేస్తామన్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హామీలను గాలికొదిలేశారన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే దుస్థితికి పాలకులు దిగజారిపోయారని ఎద్దేవా చేశారు. 350 రకాల పంటల రైతులు ఉత్పత్తి చేస్తుండగా కేవలం 27 పంటలకే ప్రభుత్వం కనీస మద్దతుధర ప్రకటించడం సిగ్గుచేటన్నారు. 80 శాతం రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి అవి తీర్చలేక ఎందరో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నివేదిక మేరకు ప్రతి అరగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారని దుర్గాప్రసాద్ వివరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన రైతు యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మద్యరహిత సమాజం కోసం యువత కృషి చేయాలి

జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా రవికుమార్

మండపేట: మద్యం రహిత సమాజం కోసం యువత పాటు పడాలని జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చల్లా రవికుమార్ కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జేవీవీ ఆధ్వర్యంలో మద్య రహిత సమాజం యువత పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ గంధం నారాయణరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా చల్లా రవికుమార్, మద్యపాన వ్యతిరేక ప్రచార సమితి జిల్లా కన్వీనర్ ఎన్ సూర్యనారాయణ హాజరయ్యారు. మద్యం వల్ల కలిగే అనర్థాలను నష్టాలను వారు విద్యార్థులకు వివరించారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ జరిగే ప్రమాదాలు, ఆయా కుటుంబాలకు కలిగిన న ష్టాలను వారు వివరించారు. యువత డ్రగ్స్, మద్యం వంటి వాటి కి అలవాటు పడకుండా ఉండాలని వారు పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, జేవీవీ నాయకులు పేరిశెట్టి నాగరవి, జి సుధాకర్,పీ రామచంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ తయారీకి శ్రీకారం

మండపేట: మండలంలోని తాపేశ్వరానికి చెందిన సురుచి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లోని గణేష్ టెంపుల్‌కు 500 కిలోల లడ్డూ తయారీకి సంబంధించి మంగళవారం లడ్డూ తయారీ పనులకు శ్రీకారం చుట్టారు. 11 మంది సురుచి సిబ్బంది మాల ధారణ చేసి లడ్డూను తయారు చేస్తున్నారు.



మాట్లాడుతున్న కో ఆర్డినేటర్ ప్రభావతి

పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదగాలి

సామర్లకోట: పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వం అందజేస్తున్న మెప్మా రుణాలతో మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర లైవ్ లీ హుడ్ కో ఆర్డినేటర్ ప్రభావతి అన్నారు. సామర్లకోట టీటీడీసీ ఆవరణలో మహిళా సమాఖ్యలకు మెప్మా ఆధ్వర్యంలో మైక్రో ఎంటర్ ప్రెన్యుయర్స్ కన్సల్టెన్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాల నుంచి సుమారు 160 మంది మహిళలు హాజరుకాగా వీరిలో 60 మందిని మూడు రోజుల శిక్షణా తరగతులకు ఎంపిక చేశారు. వీరికి రెసిడెన్షియల్ పద్ధతిన టీటీడీసీ ఆవరణలో శిక్షణ నిర్వహిస్తుండగా తొలి రోజైన మంగళవారం శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా ప్రభావతి హాజరయ్యారు. వీరికి శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో మహిళా సమాఖ్యలకు శిక్షణ ఇచ్చే టిఒటిలుగా కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కెవికె.రత్నబాబు, ఎల్‌హెచ్ డీఎంసీ శ్రీనివాస్, మెప్మా డీఎం పి.ఆదిలక్ష్మి తదితరులు మాట్లాడారు.

జాతి బాగు కోసం పోరాడాల్సిన సమయం ఇది

కాపులకు ముద్రగడ పద్మనాభం పిలుపు

కిర్లంపూడి: జాతి బాగు కోసం కాపులు పోరాడాల్సిన అవసరం ఉందని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. ఉద్యమానికి సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటానని చెప్పారు. నిరవధిక పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముద్రగడ మరోసారి పాదయాత్రకు ప్రయత్నించగా యథావిధిగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో ముద్రగడ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "చాలా తప్పు సార్..చాలా దారుణం.. ఎంత కాలం ఈ నిర్బంధం.. మేము ఏం నేరం చేశాం.. బందీలదొడ్డిలో బంధించినట్లు బంధించి నెలరోజులైంది... మాకు స్వేచ్ఛ లేదా" అని ముద్రగడ పోలీసు ఉన్నతాధికారిని ప్రశ్నించారు. పోలీసుల నుంచి ఎటువంటి సమాధానం లేకపోవడంతో ముద్రగడ నిరసన దీక్షలో కూర్చున్నారు. వివిధ జిల్లాల నుంచి కాపు సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో వచ్చారు. మహిళలు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చారు. రౌతులపూడి, గిడజాం గ్రామాలకు చెందిన కాపులు కూరగాయల వెంకటరమణ ఆధ్వర్యంలో కిర్లంపూడి రహదారిపై మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. కాపు జేఏసీ నేత గొల్లపల్లి కాశీవిశ్వనాథ్, పోలీసుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పిఠాపురం డి.ప్రత్తిపాడు కాపు నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపి ముద్రగడకు మద్దతు పలికారు. అలాగే ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి, కిర్లంపూడి మండలాలకు చెందిన బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు ముద్రగడకు సంఘీభావం తెలిపారు. ఏలూరు నుంచి దాడిశెట్టి నూకపతి ఆధ్వర్యంలో కాపు యువత బైక్ ర్యాలీతో వచ్చారు.



దీక్షా శిబిరంలో కూర్చున్న ముద్రగడ పద్మనాభం

చంద్రబాబు అబద్ధాల కోరు... ముద్రగడ

దీక్షా శిబిరంలో ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధాల కోరు అని అతని మాటలు నమ్మవద్దని అన్నారు. చంద్రబాబు కాపులను చిన్నచూపు చూస్తున్నారని చెప్పారు. కాపు సామాజిక వర్గీయులంతా ఏకతాటిపైకి వచ్చి చలో అమరావతి పాదయాత్ర పూర్తయ్యేవరకు విశ్రమించకూడదన్నారు. ప్రతిరోజు చలో కిర్లంపూడి కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాశ్, గౌతు స్వామి, తుమ్మలపల్లి రమేష్, గుండా వెంకటరమణ, సర్పంచ్ నాగబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు...

నిలకడగా వరద ప్రవాహం

సముద్రంలోకి 2 లక్షల 45 వేల క్యూసెక్కులు



కాటన్ బ్యారేజీ వద్ద ప్రవాహం

ధవళేశ్వరం: ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. ఎగువ నుంచి వచ్చి చేరే ప్రవాహంతో నీటిమట్టం పెరగకుండా కాటన్ బ్యారేజీ మొత్తం గేట్లను అరమీటరు మేర పైకి ఎత్తి 2 లక్షల 45 వేల 90 క్యూసెక్కుల ప్రవాహాన్ని సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. మంగళవారం సాయంత్రానికి ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 10.80 అడుగులుగా నమోదైంది. వ్యవసాయ అవసరాల నిమిత్తం తూర్పుడెల్టాకు 4,100 క్యూసెక్కులు, మధ్యడెల్టాకు 2,100 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాలకు 3000 క్యూసెక్కుల చొప్పున సాగునీటిని విడుదల చేస్తున్నారు.

సమాజంలో దోపిడీ వ్యవస్థ వేళ్లూనుకుపోయింది

● మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య
● అమలాపురంలో పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభం

అమలాపురంటౌన్: సమాజంలో దోపిడీ వ్యవస్థ వేళ్లూనుకుపోయిందని, అటువంటి వ్యవస్థలో మార్పు విద్యార్థుల సంఘటిత శక్తిపైనే ఆధారపడి ఉందని అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. అమలాపురం అంబేద్కర్ భవన్‌లోని రోహిత్ ప్రాంగణంలోమంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన నరసయ్య ప్రారంభోపన్యాసం చేశారు. దోపిడీ వ్యవస్థలో విద్యార్థులు యంత్రాల్లా మారిపోయారన్నారు. వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న నూతన ప్రజాస్వామిక పోరాటంలో విద్యార్థులు సంఘటితంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అమరావతిలో రైతుల భూములను కార్పొరేట్ విద్యాసంస్థలకు చంద్రబాబు కేటాయించి ప్రభుత్వ విద్యను విస్మరించారని విమర్శించారు. ముందుగా పీడీఎస్‌యూ పతాకాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రవిచంద్ర ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్ ప్రవేశపెట్టగా, విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

కార్యదర్శి దుర్గాప్రసాద్ ప్రారంభసభలో మాట్లాడారు. జీవపరిణామవాదం అనే అంశంపై పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి విద్యార్థులకు బోధించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.తిరుపతిరావు, ఈ.భూషణం, బి.శేఖర్, సహాయ కార్యదర్శి కె.భాస్కర్, రాష్ట్ర నాయకులు కె.నరేషాచారి, కె.నాని, వై.పద్మ, శ్రీదేవి, యు.వెన్నెల, కె.మహర్షి, ఐ.విజయ్, శ్రీను, ప్రతాప్ పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో భూబకాసురులు

అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాయకుడు నరసయ్య

అమలాపురం(ఆంధ్రజ్యోతి): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి పేరిట పేదల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆరోపించారు. గిరిజనులు, ఆదివాసీల కోసం ప్రత్యేకంగా చేసిన చట్టాలను సైతం తుంగలో తొక్కేసి భూదోపిడీలకు పాల్పడుతున్న ఘనత ముఖ్యమంత్రులు కేసీఆర్, చంద్రబాబులకే దక్కుతుందన్నారు. అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో నరసయ్య మాట్లాడుతూ తెలంగాణలో హరితహారం పేరిట చెట్లు పెంచేందుకు ఆదివాసీలు దున్నుకుంటున్న పోడుభూమిని బలవంతంగా లాగేసుకుంటున్నారని విమర్శించారు. ఎవరైనా ఎదురు తిరిగితే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించే దుష్ట సంస్కృతికి తెరతీస్తున్నారని విమర్శించారు. ఏపీలో అమరావతి అభివృద్ధి పేరిట బలవంతంగా పేదల భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. అటవీ సంపద, ఖనిజ సంపదలను దోచుకునే లక్ష్యంతోనే పోడుభూములను తెలంగాణ ప్రభుత్వం లాగేసుకుంటుందని ఎద్దేవా చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని హామీలిచ్చిన బీజేపీ, టీడీపీలు వాటిని పూర్తిగా విస్మరించాయని నరసయ్య ఆరోపించారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో క్రికెట్ బుకీలు?

● మాజీ ఎమ్మెల్యే అనుచరులుగా అనుమానం
● వివరాలు అందించేందుకు పోలీసుల నిరాకరణ

కాకినాడ క్రైం: పదహారు మంది బడా క్రికెట్ బుకీలను కాకినాడ క్రైం పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారంతా స్థానిక మాజీ ఎమ్మెల్యే అనుచరులుగా ప్రచారం జరుగుతోంది. నిందితుల వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. కాకినాడ సెంట్రల్ క్రైం పోలీస్‌స్టేషన్‌కు తరలించిన నిందితుల వివరాలను తెలుసుకునేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించినప్పటికీ ఫలితం దక్కలేదు. బుకీల వెనుక బడా బాబుల ప్రమేయం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బుకీలను క్రైం పోలీసులు అదుపులోకి తీసుకుని సెంట్రల్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నారన్న సమాచారం దావానలంలా వ్యాపించింది. దీంతో మీడియా ప్రతినిధులు అక్కడకు చేరుకోవడంతో పోలీసులు అడ్డగించి బయటకు పంపి స్టేషన్ తలుపులు మూసేశారు. అనంతరం క్రైం డీఎస్పీ ఎ. పల్లపురాజును బుకీల కోసం అడగ్గా ఎవరూ తమ వద్ద లేరని, ఎవరినీ విచారించడం లేదని, అసలు బుకీలు ఎవరని ఆయన ఎదురు ప్రశ్నవేశారు. ఏ విషయమైనా ఎస్పీ విశాల్ గున్ని చెబుతారని మీడియాకు తెలిపారు.

రైలు నుంచి జారిపడి

యువకుడి మృతి



సామర్లకోట: కిర్లంపూడి మండలం సింహాద్రిపురానికి చెందిన నామాల వీరశివవరప్రసాద్(24) సామర్లకోట రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి మృతిచెందాడు. శివప్రసాద్ బీటెక్ పూర్తి చేశాడు. పోటీ పరీక్షల నిమిత్తం భువనేశ్వర్ వెళ్లి తిరిగి వస్తూ రైలు నుంచి జారిపడి మృతిచెందాడు. అతని దగ్గర రాజమహేంద్రవరం వరకు టిక్కెట్ ఉంది. బ్యాగులో లభించిన సమాచారం మేరకు తండ్రి వీరాప్రసాదరావుకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం తరలించారు.

'146'తో గణిత చదరం

'టంగుటూరి' జయంతిని పురస్కరించుకుని బాలుడి ఘనత

43	38	31	34
32	33	44	37
42	39	30	35
29	36	41	40

సామర్లకోట: సామర్లకోట పట్టణానికి చెందిన తోటకూర సాయివంశీ గణిత చదరం రూపొందించాడు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతిని పురస్కరించుకుని ఎటు కూడినా 146 వచ్చే విధంగా ఈ చదరాన్ని తయారుచేశాడు. కాకినాడ ఆదిత్య విద్యా సంస్థలో సాయివంశీ చదువుతున్నాడు. సాయి వంశీని ఆదిత్య విద్యా సంస్థల కార్యదర్శి ఎన్.దీపక్‌రెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతి, ప్రిన్సిపాల్ రమణి, సామర్లకోట హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ అభినందించారు.



మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_8	M_8	?

ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, ------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, -------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండులు పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్కాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) డి	22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగం లో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనదీ?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనదీ?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షిం చాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టీ.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొం దించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	29) ఎ	36) సి	43) బి
2) బి	9) డి	16) ఎ	23) సి	30) సి	37) ఎ	44) సి
3) సి	10) డి	17) సి	24) సి	31) బి	38) సి	45) సి
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	32) బి	39) ఎ	46) సి
5) సి	12) సి	19) ఎ	26) బి	33) డి	40) డి	47) ఎ
6) బి	13) డి	20) సి	27) డి	34) ఎ	41) ఎ	48) బి
7) ఎ	14) బి	21) బి	28) బి	35) బి	42) ఎ	

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఎ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్ / కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధతపై హర్షం

రౌతులపూడి: ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంపై రౌతులపూడి మండలం ఆర్‌ఎంపీ, పీఎంపీ యూనియన్ అధ్యక్షుడు ఆంజనేయులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక శిక్షణతో పాటు గుర్తింపు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆరోగ్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాసరావు నిర్ణయం తీసుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న ప్రభుత్వానికి ఆర్‌ఎంపీ, పీఎంపీ కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో గంటా రాజ్‌కుమార్, రాంబాబు, వినోద్, మున్నా, గోపి, ప్రసాద్ తదితరులున్నారు.



ప్రత్తిపాడు అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం



రౌతులపూడి మండలం గిడజాంలో మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న కాపు కులస్తులు

ముద్రగడకు మద్దతుగా కొనసాగుతున్న ఆందోళనలు

ప్రత్తిపాడు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా మంగళవారం ప్రత్తిపాడులో ఆందోళనలు జరిపారు. మండల కాపు జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు, ధర్మవరం, ఏలూరు గ్రామాల మహిళలు, కాపు నాయకులు, కాపు యువత అల్లూరి సీతారామ రాజు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. మహిళలు కొవ్వొత్తుల ప్రదర్శన జరిపారు. ఏలూరు గ్రామం నుంచి దాడిశెట్టి నూకాపతి ఆధ్వర్యంలో కాపులు ర్యాలీ జరిపారు. ఏలూరు గ్రామం నుంచి ప్రత్తిపాడు మీదుగా కిర్లంపూడి వరకు మోటారు బైక్ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో దాడిశెట్టి దొరబాబు, కొట్టేటి వసంతరావు, పేరిచర్ల సూరిబాబు పాల్గొన్నారు. ధర్మవరం కాపు సంఘం నాయకులు సానా నూకరాజునాయుడు, జువ్వల చినబాబు, చక్కపల్లి సత్తిబాబు తదితరులు ధర్మవరం నుంచి కిర్లంపూడి వెళ్లి ముద్రగడకు మద్దతు తెలిపారు.

వేదగాయత్రి బ్రాహ్మణ సంఘం మద్దతు: ముద్రగడకు మద్దతుగా ప్రత్తిపాడుకు చెందిన వేదగాయత్రి బ్రాహ్మణ సంఘం ప్రదర్శన నిర్వహించింది. గ్రామంలోని బ్రాహ్మణులంతా ర్యాలీ జరిపి కిర్లంపూడి వెళ్లి ముద్రగడకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎ.కుక్కుటేశ్వరరావు, తేజోమూర్తుల సుబ్రహ్మణ్యం, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిరసన

రౌతులపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా గిడజాం గ్రామంలో మోకాళ్లపై నిరసన తెలిపారు. మండల జేఏసీ అధ్యక్షుడు కూరగాయల వెంకటరమణ ఆధ్వర్యంలో గిడజాం, ఎ.మల్లవరం గ్రామానికి చెందిన పలువురు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ముద్రగడ దీక్షకు మద్దతుగా కిర్లంపూడి వెళ్ళారు. కార్యక్రమంలో కాకి సత్యనారాయణ, వనుం కూటయ్య, శెట్టి బాబురావు, దాసరి దొంగయ్య, వి.పెంటయ్య, బండారు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్

పట్టణాన్ని ప్రగతిపథంలో నిలుపుదాం

ఏలేశ్వరం: పట్టణాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నిలపడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ ఛైర్మన్ పైలా సత్యనారాయణ అన్నారు. మంగళవారం వారు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ఆరో వార్డులో పర్యటించారు. నందివీధి కాలనీ ప్రాంతంలో 13వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే సీసీ డ్రైన్ పనులకు ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన గావించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సుంకర రాంబాబు, పాండ్రంకి సత్యనారాయణ, బూర్లు సత్తిబాబు, కొప్పాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరం నుంచి ముద్రగడకు సంఘీభావం తెలుపుతున్న కాపు నేతలు, మహిళలు

ముద్రగడకు మద్దతుగా కాపుల ర్యాలీ

ఏలేశ్వరం: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం లింగంపర్తి గ్రామంలో కాపులు ఆందోళన చేపట్టారు. కాపు సంఘం నేత వడ్డి సత్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కాపు మహిళలు, నాయకులు కాపు ఉద్యమనేత ముద్రగడ ఉద్యమానికి మద్దతుగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కిర్లంపూడి వెళ్లి ముద్రగడకు తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వడ్డి ఉమాదేవి, పార్వతి, అమ్మాజీ, భద్రబాబు, ఎ.రామకృష్ణ, ఆరేటి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో చిరంజీవి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు



శంఖవరంలో పుట్టినరోజు కేకును కట్ చేస్తున్న చిరు అభిమానులు

మెగాస్టార్ చిరు జన్మదిన వేడుకలు

ఏలేశ్వరం: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం ఏలేశ్వరంలో ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకులు అడపా దుర్గారావు, దాడిశెట్టి వీరబాబు, కోరాడ రాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అభిమానులు బర్త్‌డే కేక్ కట్ చేసి చిరుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లింగవరంకాలనీలో పలువురు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి.వెంకటజగదీష్, పి.శివలక్ష్మిప్రసన్న, కె.దుర్గాభవానీ, ఎ. సునీత, రాము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శంఖవరంలో: సినీ నటుడు చిరంజీవి పుట్టినరోజు వేడుకలను జనసేన సేవాదళ సభ్యులు మేడిశెట్టి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కత్తిపూడి ఆర్టీసీ కాంప్లెక్సు ఆవరణలో ఉపసర్పంచి గౌతు దొరబాబు కేకును కట్‌చేశారు. కత్తిపూడి కొత్తూరు పద్మనాభనగర్‌లో అడపా సోమేష్, జీలకర్ర లక్ష్మణ్, జీలకర్ర విష్ణు, గాబు సూరిబాబు తదితరులు పుట్టినరోజు కేకును కట్‌చేసి అభిమానులతో పంచుకున్నారు. కార్యక్రమంలో గౌతు వాసు, వేగిశెట్టి చక్రధర్, నక్కా చిన్న, కీర్తి కుమార్, నగేష్, ప్రవీణ్, వీరేంద్రసాయి, సాయి, స్వామి, తిరుమలశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో సమ్మెతో మూతపడిన ఆంధ్రా బ్యాంకు

సమ్మెతో మూతబడ్డ బ్యాంకులు

ఏలేశ్వరం: ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం వంటిని వ్యతిరేకిస్తూ మంగళవారం ప్రభుత్వరంగ బ్యాంకుల ఉద్యోగులు సమ్మె చేపట్టారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏలేశ్వరం పట్టణం, యర్రవరం గ్రామాల్లో ఉన్న ప్రధాన బ్యాంకులన్నీ మూతబడ్డాయి. ఇది తెలియక ఏజెన్సీ వంటి దూర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు ఖాతాదారులు బ్యాంకులు మూతబడటంతో అనేక ఇబ్బందులు పడ్డారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

శంఖవరం: క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ రాధకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం కత్తిపూడి గ్రామశివారు సీతయ్యమ్మపేటలో ఉన్న రిఫరల్ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రి, పారశాల విభాగాలను సందర్శించి రోగులకు అందిస్తున్న చికిత్సలు, సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణా అధికారి వి.వెంకట్రావు, రిఫరల్ ఛైర్మన్ ఎన్.స్లెసర్‌బాబు, పల్లా జయప్రసాద్, రాజగోపాల్, ప్రవీణ్‌దాస్, ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రిఫరల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	జయ జానకి నాయక

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



పేదల ఆరోగ్యమే చంద్రబాబు ధ్యేయం

రౌతులపూడి: పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని సొసైటీ అధ్యక్షుడు పల్లి సూరిబాబు అన్నారు. ఎ.మల్లవరంలో మంగళవారం వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ నాకిరెడ్డి అప్పలనాయుడుతో కలసి సూరిబాబు ప్రారంభించారు. పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్లు బయట వేయాలంటే వేలాది రూపాయలు ఖర్చవుతుందని అలాంటిది విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా వేస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉపాధి సొమ్మును పూర్తిస్థాయిలో చెల్లించాలి

శంఖవరం: 2014-15లో జీడిమామిడి తోటలు పెంచిన రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే సొమ్మును చెల్లించాలని నెల్లిపూడి మాజీ సర్పంచి పిర్ల నాగేశ్వరరావు, గ్రామస్థులు అధికారులను నిలదీశారు. మంగళవారం నెల్లిపూడి, కత్తిపూడి, శంఖవరం, ఎస్.జగ్గంపేట, కొత్తపల్లి, మండపం గ్రామాలలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. కత్తిపూడి, శంఖవరంలలో సజావుగా సాగగా, నెల్లిపూడిలో రసాభస అయ్యింది. నెల్లిపూడిలో రూ.52లక్షలతో ఉపాధి హామీ పనుల్లో భారీస్థాయి అవినీతి జరిగిందని దానిపై పూర్తిస్థాయి విచారణ జరగాలని విజ్ఞప్తి చేశారు. నెల్లిపూడి, కొత్తపల్లి గ్రామాలలో ఉపాధికూలీలకు పూర్తిస్థాయిలో నగదు అందలేదని ఆధికారులకు ఫిర్యాదు చేశారు. వీటిపై ఉపాధి ఏపీవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జీడిమామిడి మొక్కలను ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు పంపిణీ చేసామని ఆశాఖ ద్వారానే నగదు పంపిణీ చేస్తారని తెలిపారు.



నెల్లిపూడిలో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం
కేసులో 14 ఉడతలను
ఇరాన్ పోలీసులు
అరెస్టు చేశారు.




పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	O	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER
CROCUS
DAFFODIL
DAISY
GERANIUM
HONEYSUCKLE
LAVENDER
LILAC
LILY
MARIGOLD
ORCHID
PANSY
SUNFLOWER
TULIP
VIOLET

దారి కనుక్కోండి



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'దుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల బారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

మీకు తెలుసా?



మీరు చంద్రుడిపైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?




మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. వ్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్




టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు దిద్దండి



పాము కాట్లు

ఏ పాములతో ప్రమాదం

తుని: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందంటే వానాకాలంలో సంచరిస్తున్న విషసర్పాలు రైతులను బెంబెలెత్తిస్తున్నాయి. వ్యవసాయ పనుల్లో తలమునకలైన రైతులు పాముకాటుకు బలైపోతున్నారు. రబీ పంట ముగిశాక వేసవిలో రైతులు పొలాల్లోకి తక్కువగా వెళతారు. రెండు నెలలపాటు అలికిడి అంతగా ఉండదు. ఈ క్రమంలో పాములు పొలాల్లోకి చేరతాయి. వర్షాకాలం ఆరంభం కాగానే ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు మళ్లీ పొలంబాట పడతారు. ఈ తరుణంలో పాములు ప్రాణసంకటంగా మారుతున్నాయి. జూన్ నెల నుంచి సెప్టెంబరు వరకూ పాములు, ఇతర విషకీటకాల బెడద అధికంగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలి. పాదరక్షకుల తప్పనిసరిగా ధరించాలి.

ఏ పాముల్లో విషం ఉంటుంది...

పొలాల్లో చాలా వాటికి విషం ఉండదు. తాచుపాము, కట్లపాము తదితర 15శాతం సర్పజాతులతోనే ప్రమాదం ఉంటుంది. సాధారణంగా 50శాతం పాముల విషం లేనివే. ఇవి కాటువేస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స పొందితే సరిపోతుంది. పాము కాటువేసిన తర్వాత చాలామంది భయంతో ప్రాణంమీదకి తెచ్చుకుంటున్నారు. పాటు కాటుకు గురైనవారు ఆందోళన చెందితే గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. కాటు వేసిన చోట ప్రాథమిక చర్యగా కట్టుకట్టాలి. వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్ళాలి. తర్వాత ఏపాము కాటువేసిందో బాధితులు వైద్యులకు స్పష్టంగా చెబితే దానికి వైద్యులు తగిన చికిత్స చేస్తారు. పాముకాటుకు గురైనవారు మూఢనమ్మకాల జోలికి పోవద్దు. కొందరు పాము కాటు వేయగానే కొన్ని ఆకు పసరలు పోస్తారు. ఇంకొందరు మంత్రాలకు వెళ్తారు. పాము కాటుకు ఏ మంత్రాల పనిచేయవు.దీని వల్ల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుంది.

పాముల విష ప్రభావం:

కట్లపాము: ఇది కాటు వేసిన క్షణంలోనూ విషయం రక్తకణాల్లో కలుస్తుంది. వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలి.

నాగుపాము: ఇది కాటు వేసిన 15 నిమిషాల్లో శరీరంలో విషం ఎక్కుతుంది.

రక్త పింజరి: ఇది కాటు వేసిన రెండు గంటల తర్వాత విషం శరీరంలోకి ఎక్కుతుంది.

జెర్రిపోతు, నీరుకట్ట: ఇవి కాటేసినా విషం ఉండదు. కాటు వేసిన వెంటనే చికిత్సకు ఆసుపత్రికి తీసుకెళ్లడం మంచిది.

(ఒకటవ పేజీ తరువాయి)

వైద్యులు బాధితులకు చికిత్స అందజేస్తూ విష ప్రభావాన్ని తగ్గిస్తుంటారు. పాముకాటుకు గురైన వ్యక్తికి ఏఎస్‌వీ ఒక వైల్ (డోస్) నుంచి విష ప్రభావాన్ని బట్టి ఒక్కోసారి 15 వైల్స్ వరకు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ఒక్కో ఏఎస్‌వీ వైల్ విలువ బయట అయితే రూ.1000 నుంచి 1400 వరకు ఉంటుంది. ఈ నేపథ్యంలో బాధితులు ఎక్కువగా కాకినాడ జీజీహెచ్‌కే ఆశ్రయిస్తారు. పాముకాట్లకు గురైన బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యనిపుణులు పలు సూచనలు, సలహాలు చేస్తున్నారు.

డాక్టర్ ఎంవీవీ తిరుమలరావు, మెడిసిన్ విభాగాధిపతి, జీజీహెచ్, కాకినాడ



ప్రమాదవశాత్తూ పాముకాటుకు గురైన బాధితుల గాయం పై భాగంలో గుడ్డ లేదా తాడుతో గట్టిగా కట్టివేయాలి. దాంతో పాము విషం శరీరమంతా వ్యాపించకుండా ఉంటుంది. అనంతరం గాయం అయిన ప్రాంతంలో నీళ్లతో శుభ్రంగా కడగాలి. సాధ్యమైనంత త్వరగా నిపుణులైన వైద్యుని వద్దకు తరలించాలి. ముఖ్యంగా పాముకాటేసిన ప్రాంతంలో విషాన్ని నోటితో లాగేందుకు ప్రయత్నించరాదు. గాయంపై ఐస్ పెట్టకూడదు. ముఖ్యంగా కాటేసింది ఏ జాతి పామో వైద్యునికి చూపినా, తెలిపినా ఆ పాము యొక్క విష తీవ్రత ఎంత వరకు ఉంటుందో అంచనా వేసి దాని ప్రకారం చికిత్స చేసేందుకు వీలు కలుగుతుంది. తాచుపాము, పొడపాము, కట్లపాము ఈ ప్రాంతంలో విషపూరితమైనవి. వీటిలో ఏ పాము కాటేసినా విషానికి విరుగుడుగా యాంటీ స్నేక్ వేనమ్ ఇవ్వాల్సి ఉంటుంది. విష ప్రభావాన్ని బట్టి ఏఎస్‌వీ 10 వైల్స్ నుంచి 30 వైల్స్ వరకు ఇవ్వాల్సి ఉంటుంది. జీజీహెచ్‌లో ఏఎస్‌వీ సమృద్ధిగా ఉంది. పాముకాటుకు గురైన వారు ఆందోళనకు, ఒత్తిడికి గురికావడం వల్ల విష ప్రభావం త్వరగా శరీరం అంతా వ్యాపించే అవకాశం ఉంది. గత నెల 22 నుంచి ఈ నెల 22 వరకు పాముకాట్లు బారిన పడి 82 మంది కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. జీజీహెచ్‌లోని మెడికల్ విభాగ అక్యూట్ మెడికల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఏఎంసీయూ)లో చికిత్స పొందుతున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి.



గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన జర్తాని బుజ్జిబాబు ఆటో డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అతను కౌలుకు చేస్తున్న పొలంలో సోమవారం నారుమడి వేసేందుకు వెళ్లగా రక్తపొడ పాము కాటేసింది. అది గమనించిన స్థానికులు అతన్ని 108 వాహనంలో జీజీహెచ్‌కు తరలించగా ఏఎంసీయూ2లో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



గొల్లప్రోలు మండలం చిన జగ్గంపేటకు చెందిన 24ఏళ్ల దోనాద్రి వెంకటరమణ ఐటీఐ చదువుతున్నాడు. కాగా సోమవారం అతను కూలి పనిలో భాగంగా ఆకుతీత పనికి స్థానిక పొలంలోకి వెళ్లాడు. అక్కడ అతన్ని విషపూరితమైన కాట్లేలు పొడపాము కాటేసింది. అనంతరం అతన్ని సహచరులు 108వాహనంలో జీజీహెచ్‌కు తరలించగా ఏఎంసీయూ2లో చికిత్స పొందుతున్నాడు.

'ఎర్ర'కొండ దొల్ల

కొండ గుంటూరులో యథేచ్ఛగా తవ్వకాలు

ఇందిరమ్మ 20సూత్రాల పథకంలో దళితులకు ఇచ్చిన భూమి

లీజు పూర్తయినా ఆగని తవ్వకాలు

(ఆంధ్రజ్యోతి-రాజమహేంద్రవరం)

మైనింగ్ పేరిట కొండలుకొండలు తరిగిపోతున్నాయి. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూముల్లో లీజుపేరిట తవ్వకాలు జరిగితే సరేసరి. కానీ ఇందిరమ్మ 1977లో ఇందిరమ్మ 20సూత్రాల పథకం కింద ఆదిఆంధ్రహరిజనసేవా సంఘానికి ఇచ్చినట్టు చెబుతున్న భూములు కూడా ఇతరుల చేతుల్లోకి లీజుకుపోయాయి. వాళ్ల అడ్డంగా తవ్వేస్తున్నారు. లీజు పూర్తయినా మైనింగ్ అధికారులు పట్టించుకోకుండా తిరిగి లీజుపెంచే పనులు చేస్తున్నారు. దీనితో అసలు లబ్ధిదారులకు పథకం ఫలితాలు దక్కడంలేదు. అప్పట్లో ఇందిరమ్మ 20 సూత్రాల పథకం, ప్రస్తుతం నీరు-చెట్టు పథకాల వంటివి కొండరికి ఆదాయం తెచ్చే మార్గాలైపోయాయి. కొండలను తవ్వేసి రూ.కోట్లు సంపాదిస్తున్నారు. ఆ కోవకు చెందిందే రాజానగరం మండలం కొండగుంటూరులోని ఓ ఎర్రకొండకథ. అక్కడ పొలాల్లో మధ్యలో సర్వే నెంబర్ 25లో ఉన్న 31 ఎకరాల 75 సెంట్లను 1977లో ప్రభుత్వం ఇందిరమ్మ 20 సూత్రాల పథకం కింద ఆదిఆంధ్రహరిజనసేవా సంఘానికి ఇచ్చినట్టు ఆ సంఘం నాయకులు కొన్ని ఆధారాలు చూపిస్తున్నారు. చాలాకాలం వాళ్ల పన్నుకూడా కట్టారు. 1985 నుంచి 2005 వరకూ మైనింగ్‌కు ఒక ఆసామికి లీజుకిచ్చినట్టు చెబుతున్నారు. అతను అప్పటి నుంచి యదేచ్ఛగా కనుచూపు ఎత్తులో ఉండే ఈ కొండను ఇప్పుడు పెద్ద పెద్దగోతులుగా మార్చేశాడు. 2005లో లీజు పూర్తయినప్పుడు ఇక్కడ దళిత సంఘాలు ఆందోళన చేశాయి. అయినా మైనింగ్ అధికారులు ఏంచేశారోకాని అక్కడ తవ్వకం ఆగడంలేదు. ఒకవేళ సాధారణంగా కొండలను మైనింగ్ చేయడానికి లీజుకిస్తే పంట పండించుకోడానికి అనుకూలంగా లబ్ధిదారులకు అప్పగించాలి. నీరు-చెట్టు పథకం కింద తవ్వుతున్న పొలాలు కూడా అంతే. కానీ ఈ నిబంధనలు ఎవ్వరూ పాటించడంలేదు. కొండలను తవ్వేసి లోయలుగా మార్చేస్తున్నారు. తర్వాత అవి వ్యవసాయానికి కూడా పనిచేయకుండా పోతున్నాయి. కొండ గుంటూరు సమీపంలో గత ఏడాది వరకూ 105 ఎకరాల కొండను అలాగే తవ్వేశారు. అనేక ఫిర్యాదుల నేపథ్యంలో అప్పటి సబ్‌కలెక్టర్ విజయకృష్ణన్ అక్కడ మైనింగ్‌ను నిలిపివేసేటట్టు ఆదేశించారు. కానీ అదేవిధంగా ఇక్కడ కూడా తవ్వకాలు ఆపి ఈ భూమి ఎవరిదైతే వారికి అప్పగించవలసి ఉంది. ఇప్పటికి కూడా తవ్వకాలు ఆగలేదు. సమీపంలోని లేఅవుట్‌కోసం పూడుస్తున్న ఎర్రకంకరలను తోలుతున్నారు. పెద్ద లారీకి రూ.2500, చిన్నలారీకి రూ.1500 వరకూ వసూలు చేస్తున్నారు. వారానికి ఒకసారి మైనింగ్ అధికారులు పర్మిట్లు ఇస్తుంటారు. వాటిని కూడా పక్కనబెట్టి రోజుకు వందలాది లారీలు తోలినప్పటికీ కేవలం కొన్ని అంకెల్లోనే తోలినట్టు చూపించడం మరో మోసం. అయినా ఈ అక్రమాలను ఎవ్వరూ పట్టించుకోకపోవడం గమనార్హం.

గెలుపు ఎవరిది!

(ఒకటవ పేజీ తరువాయి)

పరిస్థితిపైనా పీకే బృందం ఆరాతీసినట్టు సమాచారం. 17 డివిజన్లలో పోటీచేసిన కాంగ్రెస్ పార్టీ చీల్చే ఓట్ల వల్ల ఏయే డివిజన్లలో తమ పార్టీకి నష్టం వాటిల్లుతుందన్న అంశంపైనా వైసీపీ నేతలు ఈ సర్వేలో వెల్లడైన అభిప్రాయాలను విశ్లేషించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభావం వల్ల కనీసం ఆరేడు డివిజన్లలో 6 నుంచి 8 శాతం ఓట్లు చీలతాయని భావిస్తున్నారు. మూడు చోట్ల పోటీచేసిన బీఎస్పీ వల్ల కూడా తమ పార్టీకి వచ్చే ఎన్నోకొన్ని ఓట్లకు గండిపడుతుందన్న ఆందోళన వైసీపీ నేతల్లో వ్యక్తమవుతోంది.

బీజేపీ డివిజన్లపైనే ఆశలన్నీ..

టీడీపీతో పొత్తులో భాగంగా బీజేపీ పోటీ చేసిన డివిజన్లపై వైసీపీ ఎక్కువగా ఆశలు పెట్టుకున్నట్టు తెలుస్తోంది. పీకే బృందం సర్వే నివేదిక ఆధారంగా ఆ పార్టీ నేతలు ఒక అంచనాకు వచ్చినట్టు చెప్తున్నారు. బీజేపీ పోటీచేసిన చోట.. మెజార్టీ డివిజన్లను కైవసం చేసుకోవాలని వైసీపీ తహతహలాడుతోంది. నామినేషన్ల సమయంలోనే కొన్నిచోట్ల బలహీనమైన అభ్యర్థులను బరిలోకి దింపేలా లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నట్టు బీజేపీ నేతలపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బీజేపీ అభ్యర్థులు.. వైసీపీ అభ్యర్థులకు ఇచ్చే పోటీపై రాజకీయ వర్గాలలో ఉత్కంఠ నెలకొంది. వైసీపీ నిర్వహించుకున్న సర్వే నివేదికల ఆధారంగా పార్టీలో ఉన్న లోపాలు, బలహీనతలపై దృష్టిసారించేందుకు కసరత్తు చేపట్టినట్టు తెలుస్తోంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. +




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీసోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు.. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాలవారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-విజయమళ్ళ బిందుమాధవ శర్మ

పొరపాట్లు వద్దు



క్రమబద్ధంగా పోలింగ్ నిర్వహించాలి

పీవోలు, ఏపీవోల శిక్షణా తరగతుల్లో ఎన్నికల పరిశీలకుడు రమణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు రమణ

కాకినాడ కార్పొరేషన్: కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్‌ను ఎటువంటి పొరపాట్లు లేకుండా క్రమబద్ధంగా నిర్వహించాలని పీవోలు, ఏపీవోలకు అబ్జర్వర్ కేవీ రమణ సూచించారు. రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన పీవోలు, ఏపీవోల శిక్షణా తరగతుల్లో అబ్జర్వర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో పోలింగ్‌కు సంబంధించి అన్ని విషయాలు పీవోలు, ఏపీవోలు అడిగి తెలుసుకోవాలని చెప్పారు. ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలకు పద్ధతి ప్రకారం సీల్ చేయాలన్నారు. అనధికారిక వ్యక్తులు పోలింగ్ కేంద్రాలలో రాకుండా పీవోలు, ఏపీవోలు చూడాలని చెప్పారు. అధికారికంగా ఎవరెవరు పోలింగ్ కేంద్రాలలో రావచ్చు, మిగిలిన వారు ఎందుకు రాకూడదో ఈ శిక్షణ తరగతుల్లో వివరించారని, వాటిని వారు క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ప్రతీపోలింగ్ స్టేషన్‌కు మైక్రో అబ్జర్వర్ నియమించడం జరుగుతుందని, పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు 29న జరిగే ఎన్నికలకు 196పోలింగ్ కేంద్రాలకు 196 మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. ఎన్నికల పోలింగ్‌ను శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లుచేశామన్నారు. పీవోలు, ఏపీవోలకు ఇచ్చే శిక్షణ గతంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న వారితోపాటు కొత్త వారికి కూడా ఈ శిక్షణలో పాల్గొన్నారని, వీరికి ఆచరణాత్మకంగా వివరిస్తున్నారన్నారు. మైక్రో అబ్జర్వర్ల ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో ఉంటారని, రాజీ లేకుండా పోలింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఖచ్చితంగా పోలింగ్ ప్రక్రియను అమలు చేయాలన్నారు. 196పోలింగ్ స్టేషన్లలో 723 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం 216 ప్రిసైడింగ్ అధికారులు, 216 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, అదేవిధంగా పోలింగ్ నిర్వహణకు ఏడు జోనల్ అధికారులు, 13రూట్ అధికారులను నియమించామన్నారు. పీవోలకు, ఏపీవోలకు రెండు దఫాలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈవీఎంలకు ఫస్ట్ ర్యాండమైజేషన్ అబ్జర్వర్ సమక్షంలో నిర్వహించడం జరిగిందని, 28హైపర్ సెన్సిటివ్, 52సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను గుర్తించి, అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్.అలీంబాషా, డీఆర్‌డీఏ పీడీ ఎస్.మల్లిబాబు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ విజయ్‌కుమార్, అర్బన్ తహసీల్దార్ బాలసుబ్రహ్మణ్యం, పీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో బ్యాంకింగ్ రంగం కుదేలు

యూఎఫ్‌బీయూ కన్వీనర్ ఆదినారాయణ



రాజమహేంద్రవరంలో ఎస్‌బీఐ వద్ద ధర్నాలో పాల్గొన్న బ్యాంక్ ఉద్యోగులు

భానుగుడి(కాకినాడ): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత నిర్ణయాలతో బ్యాంకింగ్ రంగం కుదేలవుతోందని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) కన్వీనర్ కె.ఆదినారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. రకరకాల పేర్లతో బ్యాంకింగ్ వ్యవస్థను ప్రైవేటీకరణ వైపు అడుగులు వేయిస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రజా, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా మంగళవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా కాకినాడ మెయిన్‌రోడ్‌లో గల ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద బ్యాంకుల ఉద్యోగులు సుమారు 500మంది ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి యూఎఫ్‌బీయూ నాయకులు త్రిమూర్తులు, రాజేంద్ర, శ్రీనివాసరావు, వీఎస్ఎన్ మూర్తి, నరసింగరావు, పాండురంగారావు నాయకత్వం వహించారు. ఇదిలా ఉండగా రాజమహేంద్రవరంలో కూడా బ్యాంకు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.

12 అడుగుల కొండచిలువ హతం



మోతుగూడెంలో స్థానికులు చంపిన కొండచిలువ

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెంలోని సాయిబాబా ఆలయం ప్రాంతంలో 12అడుగుల కొండచిలువ సంచరించడంతో దానిని గమనించి స్థానికులు మంగళవారం పట్టుకున్నారు. అనంతరం కొండచిలువను గ్రామస్థులు చంపేశారు. ఈ కొండచిలువ సుమారు 12అడుగులకు పైగానే పొడవు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. మోతుగూడెంలో కొండచిలువ ప్రత్యక్షమవడంతో పలువురు ఆసక్తిగా తిలకించారు. గతంలో కూడా మోతుగూడెంలో కొండచిలువలు సంచరించిన సంఘటనలు ఉన్నాయి.

మండపేటలో లాగే మనసు లాగే

మండపేట: మండపేట పట్టణంలోని బైపాస్ రోడ్డులో మంగళవారం సినిమా షూటింగ్ నిర్వహించారు. బైపాస్ రోడ్డులో ఉన్న గాయత్రీ ఎడిబుల్ ఆయిల్ మిల్లులో చిత్రం దృశ్యాలను చిత్రీకరించారు. దర్శకుడు సాగర్ పర్యవేక్షణలో నూతన దర్శకుడు దీనా శ్రీను ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'లాగే మనస్సు లాగే' టైటిల్‌తో డి.సతీష్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నూతన హీరో నితీష్ సరసన ఆనంద్ చిత్రంలో నటించిన హీరోయిన్ రేఖ, గురివింద్ చోప్రాలు నాయికలుగా నటిస్తున్నారు. ఈచిత్రం తొలి షెడ్యూల్ కోనసీమలో జరిగిందని ఇప్పుడు మండపేట పరిసర ప్రాంతాల్లో హీరో,హీరోయిన్లపై పాట చిత్రీకరించామన్నారు. మంగళవారం షూటింగ్ స్పాట్‌ను ప్రముఖ డైరెక్టర్ చంద్రమహేష్ కూడా పరిశీలించారు.



హీరో, హీరోయిన్లపై పాట చిత్రీకరణ



షూటింగ్ స్పాట్‌లో హీరో, చిత్ర యూనిట్

జానపదాన్ని పరిరక్షిద్దాం

ఇదే చరిత్ర, సంస్కృతులకు మూలం

అమరావతి గీతం 'ఆక్నూ'కి అంకితం

సినీ, జానపద గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ



జ్ఞాపికనందించి సుద్దాల అశోక్‌ను సన్మానిస్తున్న నన్నయ్య వీసీ

దివాన్‌చెరువు: మన చరిత్ర, సంస్కృతులకు మూలం జానపదమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రముఖ సినీ, జానపద గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ జానపద విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయ తెలుగు విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి అశోక్‌తేజ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక మాండలీకాలలో స్వచ్ఛందంగా వచ్చిన తెలుగు పదాలతో ఏర్పడే ఏ సాహిత్యాన్నైనా తెలుగు ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. దీనికి ఇటీవల విడుదలైన 'ఫిదా' చిత్రంలోని పాటే నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని 13జిల్లాల విశిష్టతను తెలుపుతూ ఇటీవల తాను రాసిన అమరావతి గీతాన్ని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయానికి అంకితం చేస్తున్నానని ప్రకటించారు. వీసీ ముత్యాల నాయుడు మాట్లాడుతూ బాల్యం నుంచి కలం పట్టిన గొప్ప జానపద కళామూర్తి అశోక్‌తేజ అని అభినందించారు. ఆయన తెలుగు రాష్ట్రాల్లో తన దైనముద్రను వేసుకున్నారని కొనియాడారు. ఈసందర్భంగా 30మంది కళాకారులు జానపద నృత్య కళాత్మక ప్రదర్శనలు ఇచ్చారు. వీరిని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు ఎ.మట్టారెడ్డి, వి.పెర్సిస్, కె.సుబ్బారావు, డీన్ లు ఆచార్య ఎస్.టేకి, ఆచార్య పి.సురేష్ వర్మ, పి.వెం కటేశ్వరావు, ఈసీ సభ్యులు పి.విజయనిర్మల, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ పి.మురళీధర్, సదస్సు నిర్వాహకులు తరపట్ల సత్యనారాయణ, కిరణ్‌చంద్ర, వాసు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణులకు ఆర్థిక సహాయం

కాకినాడకు చెందిన ఎన్ఆర్ఐ కోగంటి వెంకటరత్నం ఔదార్యం

ఏబీఎన్ కథనానికి స్పందన


కాకినాడ సిటీ: విశాఖపట్నానికి చెందిన వర్ధమాన క్రీడాకారిణులు లండా లిఖిత, లండా చందన. లాన్ టెన్నిస్‌లో జాతీయస్థాయిలో తొమ్మిది పోటీల్లో రాణించి విజేతలుగా నిలిచారు. ఖేలో ఇండియా అండర్-17లో, కాలేజ్ గేమ్స్ అండర్-19లో రాణిస్తున్నారు. ఏపీ స్టేట్ కెప్టెన్‌గా లిఖిత వ్యవహరిస్తున్నది. ఈమె ఆంధ్రా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ రెండో సంవత్సరం చదువుతోంది. చందన నీరుకొండ ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం బీటెక్ చదువుతున్నది. అటు చదువులోను, ఇటు క్రీడల్లోను రాణిస్తూ జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్నారు. తండ్రి లండా రవికుమార్ వీరి క్రీడల అభివృద్ధి కోసం తోడ్పాటునందించేందుకు మర్చెంట్ నేవీలో ఉద్యోగాన్ని కూడా త్యాగం చేశాడు. ప్రస్తుతం క్రీడల్లో రాణించాలంటే అటు ఆర్థికంగా, ఇటు ప్రోత్సాహకరంగా కూడా ఉండాలి. కాగా లిఖిత, చందనలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలుస్తున్న వీరి ప్రతిభను చూపుతూ ఆర్థికంగా చేయూత ఇవ్వాలని జూన్20న 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ఓ కథనాన్ని ప్రసారం చేసింది. దీనిని తిలకించిన కాకినాడకు చెందిన కోగంటి వెంకటరత్నంఅనే ప్రవాస భారతీయుడు(ఎన్ఆర్ఐ) స్పందించారు. పీఆర్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన ఆయన లిఖిత, చందనలకు ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల ఆయన కాకినాడ వచ్చారు. క్రీడాకారిణిలను మంగళవారం ఇంటికి ఆహ్వానించి ఇద్దరికీ చెరో రూ.లక్ష చొప్పున డీడీ రూపంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా రాణిస్తే మరింత ప్రోత్సాహాన్ని అందజేస్తానన్నారు. లిఖిత, చందన మాట్లాడుతూ తమకు సహాయం అందజేసిన కోగంటికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోగంటి మిత్రుడు కర్రి భామిరెడ్డి పాల్గొన్నారు.



లిఖిత, చందనలకు డీడీలు అందజేస్తున్న ప్రవాస భారతీయుడు కోగంటి వెంకటరత్నం

క్లిక్ క్లిక్

చ(న)ల్లని మబ్బులు..బారులు..బారులు!



అన్నవరం: మంగళవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. మేఘాలు వర్షం వచ్చే సూచనలు సృష్టించి.. మళ్లీ మాయమవడం ఇలా జరిగింది.సత్యదేవుడు కొలువుదీరిన అన్నవరంలో సాయం సంధ్యవేళ చల్లని కారుమబ్బులతో ఇలా కనువిందు చేసిన దృశ్యం.



రాజమహేంద్రవరంలో గోదావరి తీరం..

ఫొటో: ఇలియాసుద్దీన్

ఓహో..మేఘమాలా..!



మండపేట రైల్వేస్టేషన్‌ వద్ద.. మేఘావృతమైన ఆకాశం



కోనసీమలో వర్ణ శోభితం

బాల గణపతికి..భలే ఛత్రం

మండపేట: వినాయక చవితికి ఇళ్లల్లో ఏర్పాటు చేసుకునే బాల గణపతుల విగ్రహాలకు ద్వారపూడికి చెందిన రెండు కుటుంబాల వారు వివిధ మోడళ్లలో ఛత్రాలు (గొడుగులను) తయారు చేస్తున్నారు. మండపేట పట్టణంలో సోమవారం ఎస్.కె.మదీనా, నాగూర్ బీ అనే మహిళలు వీటిని తయారు చేస్తున్నారు. నెల రోజులు వీటిని తయారుచేసి చవితి మూడు రోజుల ముందు మార్కెట్‌లో విక్రయిస్తామని తెలిపారు. ఒకొక్క గొడుగు తయారీకి రూ.5 -6 ఖర్చవుతుందని తెలిపారు. రోజంతా కష్టపడితే 50 నుంచి 60 గొడుగులు తయారు చేస్తామన్నారు. తయారీకి అవసరమైన ముడి సరుకును రాజమహేంద్రవరంలో కొనుగోలు చేసుకుంటామని వారు చెప్పారు. ఇంతా చేసినా..పడిన కష్టానికి తగిన ప్రతిఫలం రాదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో డిమాండ్‌ని బట్టి వీటి ధరలు మారిపోతుంటాయని.. అందువల్ల పూర్తి స్థాయిలో తాము లబ్ధి పొందలేమని వాపోయారు.




ఇంట్లో పూజించే చిన్ని గణపతికి వివిధ రకాల గొడుగులను తయారుచేస్తున్న.. ఓ కుటుంబం



సోషల్ మీడియాలో..అభ్యర్థుల అభ్యర్థన

కాకినాడ (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాను అభ్యర్థులు ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ఒక వాయిస్ కాల్ వచ్చి.. మేయర్ అభ్యర్థినిగా ఫలానా వారిని అనుకుంటున్నాం..మీరు ఎవరైతే బాగుంటుందని అనుకుంటున్నారు..అని పేర్లు చెప్పి.. మీకు నచ్చిన నెంబరు నొక్కండి.. అని వస్తోంది. మీకు ఎవరూ నచ్చకపోతే ఒక నంబరు నొక్కండి..అని వస్తోంది.ఓటర్లు మొదట్లో కొంత ఆసక్తి చూపించినా.. రాను..రాను..ఇది ఇబ్బందికరమనే భావనలో ఆ ఫోను రాగానే కట్టేస్తున్నారు. కొందరు ఉత్సాహవంతులు తమకి నచ్చిన వారి పేరు గల నెంబరును నొక్కుతున్నారు. కొన్నిచోట్ల ప్రధాన పార్టీల అభ్యర్థుల వివ రాలు చెబుతూ.. మీరు ఎవరికి ఓటు వేస్తారని కొందరు అడుగుతున్నారు. కొందరు సెల్ ఫోన్‌లో వీడియోతీసి.. అప్‌లోడ్ చేస్తున్నారు. కొందరు మొబైల్ నంబర్లు తెలిసిన వారివి తీసుకుని..వాట్సాప్ గ్రూప్‌లుగా చేసి.. వారికి పంపిస్తున్నారు. ఇలా కొత్తకొత్తగా ఆలోచించి..ప్రచారంలో కొత్త టెక్నిక్‌లతో.. సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. ప్రచార ఫొటోలు అప్‌లోడ్ చేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ ప్రధాన ప్రచా రాస్త్రం సోషల్ మీడియా అనే పేరు రావడంతో..ఇక్కడా ఆ దిశగా అడుగులేస్తున్నారు.



ప్రచారంలో పదనిసలు (సిత్రాలు సూడరో)



అలుపెరగని నడక: 30వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప పక్కన సిటీ ఎమ్మెల్యే కొండబాబు



స్పీడు పెంచారు: 40వ డివిజన్‌లో అభ్యర్థిని సుంకర శివప్రసన్న



ప్రచార జ్ఞాపకం.. కార్యకర్తల సెల్ఫీలు

కాకినాడ బాటలో రాజకీయ పార్టీల నేతలు

అమాత్యుల నుంచి..స్థానిక నేతల వరకు
డివిజన్లలో అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం

ఆంధ్రజ్యోతి-అమలాపురం

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీనేతలతోపాటు వైసీపీతో సహా విపక్షాలకు చెందిన నాయకులంతా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి తరలివెళుతున్నారు. దాంతో అటు అధికారపక్ష నేతల సందడి, ఇటు విపక్ష నేతల హడావుడి నియోజకవర్గాల్లో కనుమరుగైంది. ఎక్కడా అధికార కార్యక్రమాలకు నేతలు హాజరుకాకపోవడంతో గత అయిదురోజులుగా అధికార యంత్రాంగమే కార్యక్రమాల నిర్వహణలో నిమగ్నమయ్యారు.

కాకినాడ బాట పట్టిన నేతలు.. రాష్ట్రవిభజన తర్వాత కాకినాడ స్మార్ట్ సిటీలో జరుగుతున్న కార్పొరేషన్ ఎన్నికలనుచంద్రబాబు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మూడేళ్ల పాలనలో తొలిసారిగా ఒక వైపు నంద్యాల అసెంబ్లీకి, మరోవైపు కాకినాడ కార్పొరేషన్‌కు జరగనున్న ఎన్నికల దృష్ట్యా అధికార టీడీపీతో పాటు,విపక్షానికి చెందిన వైసీపీ నాయకులు విజయాలనుప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇప్పటికే జిల్లాకు చెందిన మంత్రులు,ఎమ్మెల్యేలతోపాటు సామాజికవర్గాలవారీగా పార్టీ నాయకులు నంద్యాల ఎన్నికల ప్రచారంలో పాల్గొని నేరుగా కాకినాడకు చేరుకుంటున్నారు.ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నోటిఫికేషన్ నాటి నుంచి కోనసీమ ప్రాంతానికి దూరమయ్యారు. చివరకు అమలాపురంలోని ఇంటికి రావడం లేదు.కాకినాడ సమీపంలోని అచ్చంపేటలోని స్వగృహం వద్దే ఉండి ఎన్నికల కార్యాచరణ ప్రణాళికలను నిర్వహిస్తున్నారు. వైసీపీ తరపున మాజీమంత్రి పినిపే విశ్వరూప్‌తో సహా ఆ పార్టీ నేతలంతా అక్కడే మకాం వేసి అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తున్నారు. ఇక జిల్లావ్యాప్తంగా టీడీపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ ఛైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలతోపాటు ఆయా సామాజిక వర్గాల్లోని పట్టు ఉన్న నాయకులను టీడీపీ కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని వార్డుల్లో ఇన్‌చార్జిలుగా నియమించారు. దాంతో నియోజకవర్గాలను వదిలి నేతలంతా కాకినాడలోనే మకాంవేసి ఆయా డివిజన్లలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలతోపాటు సామాజికవర్గాలలో పట్టు ఉన్న కులనాయకులను రంగంలోకి దింపి ప్రచారం చేయిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీతోసహా పలు పార్టీల నాయకులు కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తరపున ప్రచార కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉన్నారు. ముఖ్యంగా మంత్రులు చినరాజప్ప, యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాటి పుల్లారావుల పర్యవేక్షణలో జరుగుతున్న ప్రచార కార్యక్రమానికి విధి తప్పకుండా ఉదయమే కాకినాడ వెళ్లి ప్రచారాలు చేసి రాత్రికి స్వస్థలాలకు రావడం లేదా అక్కడే ఉండటం జరుగుతుంది. కేవలం కార్పొరేషన్ డివిజన్ ఎన్నికలకే రాజకీయ పార్టీల నాయకులు ఇంత భారీస్థాయిలో వార్డుల్లో మోహరిస్తే రాగల ఎన్నికల నాటికి ఆ పార్టీల భవితవ్యం ఎలా ఉంటుందనే అంశం చర్చనీయాంశమైంది.ఇక మండల స్థాయి ప్రజాప్రతినిధి నుంచి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు అందుబాటులో లేకపోవడంతో వారం రోజులుగా అధికార కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి. ముఖ్యంగా కోనసీమ నుంచి ఎమ్మెల్యేలంతా కాకినాడ బాట పట్టారు. 29న కార్పొరేషన్ ఎన్నిక జరిగేవరకు నేతలంతా బిజీగా ఉండటం,టీడీపీ పార్టీ కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికీ ప్రచార కార్యక్రమానికి ఆ పార్టీనేతలు సన్నద్ధం కావల్సివుంది. అప్పుడే ఎన్నికల వాతావరణం నెలకొందని, ఇదే పరిస్థితి మరో రెండేళ్లు నిరంతరాయంగా కొనసాగే పరిస్థితి ఉందని కొందరు ఎమ్మెల్యేలు వ్యాఖ్యానిస్తున్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకుడు

కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమించిన పరిశీలకుడు కేవీ రమణ మంగళవారం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ పోలింగ్ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్, రామారావుపేటలోని మున్సిపల్ పాఠశాల, శ్రీనగర్‌లోని బాలికోన్నత పాఠశాల, రేచర్లపేటలోని నగరపాలక ఉన్నత పాఠశాల, పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టిన చర్యలను, వికలాంగుల కోసం నిర్మించిన ర్యాంపులను పరిశీలించారు. ఈ కేంద్రాల వద్ద ఓటర్ల సౌకర్యం కోసం టాయిలెట్స్, మంచినీరు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండ తీవ్రంగా ఉన్నందున టెంట్లు వేయాలని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సమయంలో చేపట్టే బందోబస్తు అంశాలను కూడా రమణ పరిశీలించారు. పరిశీలకుడి వెంట కార్పొరేషన్ కమిషన్ అలీం బాషా, ప్రజారోగ్య శాఖ ఎస్ఈ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు రమణ

49 కార్పొరేషన్‌లో ఓట్లపరంగా అతిపెద్ద డివిజన్
36 అతి చిన్న డివిజన్

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్న మొత్తం 48 డివిజన్‌లలో కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ ఓట్ల పరంగా అతిపెద్ద డివిజన్. ఇందులో మొత్తం 8,062 ఓట్లు ఉండగా, వారిలో పురుషులు 4,161, మహిళలు 3,894 ఇతరులు ఒకరు ఉన్నారు.

36వ డివిజన్ ఓట్ల పరంగా అతిచిన్న డివిజన్... ఇందులో మొత్తం 2619 ఓటర్లు ఉండగా వారిలో మహిళలు 1335, పురుషులు1284 మంది ఉన్నారు.

స్మార్ట్ సిటీ జాడేది: వైసీపీ నేత లక్ష్మీపార్వతి



కాకినాడ (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తనకు కాకినాడకు స్మార్ట్ సిటీ హోదా జాడలు ఎక్కడా కనిపించలేదని వైసీపీ నేత లక్ష్మీపార్వతి అన్నారు. ఇటీవల ఇక్కడ కురిసిన వర్షపు నీరు వీధుల్లో నిల్వగా పేరుకుపోయి ఉండటాన్ని గమనించానన్నారు. నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి కాకినాడ వచ్చిన ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు.ప్రచారంలో భాగంగా మత్స్యకారులు ఎక్కువగా ఉండే డివిజన్లలో పర్యటించానని, అక్కడ మౌలిక వసతుల కల్పన దుర్లభంగా ఉందన్నారు. నగర అభివృద్ధిపై దృష్టి సారించకుండా స్థానిక ఎమ్మెల్యే, ఆయన కుటుంబసభ్యులు సొంతలబ్ధి కోసం అర్రులు చాస్తున్నారనడానికి ఆయా డివిజన్లలో పరిస్థితి అద్దం పడుతోందన్నారు. తామే అభివృద్ధి చేశామని, కార్పొరేషన్ ఎన్నికల్లో తమ అభ్యర్థులనే గెలిపించాలని టీడీపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఓటర్లు నమ్మట్లేదన్నారు. నగరం అభివృద్ధి చెందాలంటే వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. విలేకరుల సమావేశంలో వైసీపీ మీడియా కో-ఆర్డినేటర్లు చెల్లుబోయిన వేణు, కర్రి పాపారాయుడు, అరకు ఎమ్మెల్యే ఈశ్వరి పాల్గొన్నారు.



8వ డివిజన్‌లో సీపీఐ ప్రచారం



29వ డివిజన్‌లో కప్పులతో స్వతంత్ర అభ్యర్థి ప్రచారం



35వ డివిజన్‌లో కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు



36వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి ప్రచారం



డివిజన్‌ లో కార్యకర్తల ప్రచారం